భూమిపుత్ర

మట్టి పరిమళాల అక్షర ఝరి

www.bhumimedia.com

తెలుగు దినపత్రిక

ANANTHAPURAMU | KURNOOL | YSR KADAPA | TIRUPATI |GUNTUR | KAKINADA |VISHAKAPATNAM | AMARAVATHI | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | WARANGAL|MAHABUBNAGAR |KHAMMAM

సంపుటి :05 సంచిక: 167 బుధవారం 04 అక్టోబర్ 2023 సంపాదకులు : సాకే సిరిప్రియ పేజీలు :08 ధర:01/-

భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి

భూమిపుత్ర ,స్టాక్‌హోం :



ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతి ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో ముగ్గురిని వరించింది. భౌతిక శాస్త్రంలో ఈ అవార్డును రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. అమెరికాకు చెందిన పెర్రీ అగోస్తిని, జర్మనీకి చెందిన ఫెరెన్స్ క్రౌజ్, స్వీడన్‌కు చెందిన అన్నె ఎల్ హ్యులియర్‌కు 2023 సంవత్సరానికి నోబెల్ ప్రకటించారు. అతి చిన్న స్ప్లిట్ సెకన్లలో పరమాణువుల్లోని ఎలక్ట్రాన్‌లను పరిశీలించిన ముగ్గురు శాస్త్రవేత్తలకు భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి వరించింది. పదార్థంలో ఎలక్ట్రాన్ డైనమిక్స్ అధ్యయనం కోసం కాంతి ఆటోసెకండ్ పల్స్‌ను ఉత్పత్తి చేసే ప్రయోగాత్మక పద్ధతులకుగాను అమెరికాకు చెందిన పెర్రీ అగోస్తిని, జర్మనీకి చెందిన ఫెరెన్స్ క్రౌజ్, స్వీడన్‌కు చెందిన అన్నె ఎల్ హ్యులియర్‌కు ఈ ఏడాది ఫిజిక్స్‌లో నోబెల్ బహుమతి దక్కింది. నోబెల్ బహుమతి కింద ఒక మిలియన్ డాలర్ల ప్రైజ్‌మనీ దక్కనుంది. ఎలక్ట్రాన్ డైనమిక్స్ అధ్యయనంలో ఆటోసెకండ్ పల్స్‌ను ఉత్పత్తి చేసే పద్ధతులు కీలకం అయినట్లు రాయల్ స్వీడిష్ కమిటీ వెల్లడించింది. పరమాణువులు, అణువుల్లో ఎలక్ట్రాన్ల కదలికలు చాలా వేగంగా ఉంటాయి. వాటిని ఆటోసెకండ్స్‌లో కొలుస్తారు. ఆటోసెకండ్ లైటు ద్వారా ఎలక్ట్రాన్ల కదలికలను అధ్యయనం చేయవచ్చు. ఈ సాంకేతిక క్రమేణా అభివృద్ధి చెందుతున్నట్లు అకాడమీ తన ప్రకటనల్లో తెలిపింది. ఎలక్ట్రాన్ల అత్యంత వేగవంతమైన కదలికల స్నాప్‌షాట్‌లను తీయడానికి సరిపోయేంత తక్కువ కాంతిని వీరు సృష్టించారు. వాయువులోని పరమాణువులతో లేజర్ కాంతి పరస్పర చర్య నుంచి కొత్త ప్రభావాన్ని కనుగొన్నారు. ఈ ప్రభావాన్ని గతంలో సాధ్యమైన దానికంటే తక్కువ కాంతి పల్స్‌లను రూపొందించడానికి ఉపయోగించవచ్చని నిరూపించారు. ఈ ఏడాది నోబెల్ పురస్కారాల

05

చంద్రబాబు క్వాష్ పిటిషన్ విచారణ 9కి వాయిదా

మరిన్ని పత్రాలు సమర్పిం చాలని సిఐడికి సుప్రీం ఆదేశం

భూమిపుత్ర, న్యూఢిల్లీ :

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు లాయర్లు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను మళ్లీ సోమవారానికి వాయిదా పడింది. ఈ సందర్భంగా హైకోర్టులో సమర్పించిన పత్రాలన్నీ సోమవారంలోపు తమకు కూడా సమర్పించాలని సీఐడీ తరపు న్యాయవాదిని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో సీఐడీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ చంద్రబాబు క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ కేసును కొట్టేయాలని కోరుతూ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఇటీవల ఏపీ హైకోర్టు



తిరస్కరించింది. ఆ తీర్పును సవాలు చేస్తూ చంద్రబాబు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. మంగళవారం సుప్రీంకోర్టులో జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేది ధర్మాసనం ముందు వాదనలు జరిగాయి. చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు, సిద్ధార్థ లుథ్రా, హరీశ్ సాల్వే, అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపించారు. అవినీతి నిరోధక

05

పేటెంట్ నుంచి మతగ్రంధాలకు మినహాయింపు



భూమిపుత్ర, న్యూఢిల్లీ :

మతగ్రంథాలపై పేటెంట్ ఎవరికీ ఉండదని, అయితే.. బీఆర్ చోప్రా తీసిన మహాభారత్, ఫిలిం డైరెక్టర్ రమానంద్ సాగర్ తీసిన రామాయణ్ సీరియల్స్‌కు పైరసీ నుంచి రక్షణ ఉంటుందని ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భక్తివేదాంత బుక్ ట్రస్ట్ రచనలకు కూడా ఇదే వర్తిస్తుందని ధర్మాసనం పేర్కొంది. భక్తివేదాంత బుక్ ట్రస్ట్ పుస్తకాల్లోని కంటెంట్‌కు పేటెంట్ హక్కులు వర్తిస్తాయని, ఈ పుస్తకాల్లోని కంటెంట్‌ను తీసుకోకుండా కొన్ని సంస్థల్ని నిరోధిస్తూ ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఈ అంశంపై ట్రస్ట్ న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, 'గ్రంథాన్ని బోధించే, వివరించే రచనల అసలు భాగాలకు కాపీరైట్ వర్తిస్తుంది. వీటిపై పైరసీని అనుమతించం' అని హైకోర్టు వ్యాఖ్యానించింది. ప్రింట్, ఆడియో, విజువల్..ఇలా ఏ రూపంలోనూ ట్రస్ట్ బుక్స్‌ను కాపీరైట్ చేయరాదని, ఆన్‌లైన్ వెబ్‌సైట్స్, మొబైల్ అప్లికేషన్స్, వెబ్‌లింక్స్, సోషల్‌మీడియాలో చూపరాదని ధర్మాసనం ఉత్తర్వులు జారీచేసింది. గూగుల్, మెటాలకు కోర్టు ఆదేశాలు జారీచేసింది.



భారత్ ఖాతాలో స్వర్ణం

భూమిపుత్ర, న్యూఢిల్లీ :

2023 ఆసియా గేమ్స్‌లో భారత అథ్లెట్లు సత్తా చాటుతున్నారు. 5000 మీటర్ల మహిళల రేస్‌లో భారత అథ్లెట్ పారుల్ చౌదరి స్వర్ణ పతకం దక్కించుకుంది. దీంతో భారత్ ఖాతాలో 14వ గోల్డ్ మెడల్ వచ్చిచేరింది. ఇక సోమవారం నాటి పోటీల్లో పారుల్ 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్‌లో సిల్వర్ మెడల్ నెగ్గింది. మరోవైపు 800 మీటర్ల పురుషుల రేస్‌లో భారత క్రీడాకారులు మహమ్మద్ అఫ్జల్, అలాగే డెకత్లాన్‌లో తేజస్విన్ శంకర్ సిల్వర్ మెడల్స్? సాధించారు. ఇక 400 మీటర్ల హర్డిల్స్‌లో విత్య రామ్‌రాజ్, పురుషుల ట్రిపుల్ జంపింగ్?లో ప్రవీణ్ చిత్రవేల్ కాంస్య పతకాలు దక్కించుకున్నారు.

తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

థర్మల్ పవర్‌తో తెలంగాణకు మరింత విద్యుత్

మనోహరాబాద్-సిద్దిపేట రైల్వేలైన్, సిద్దిపేట-సికింద్రాబాద్ రైలుకు పచ్చ జెండా

పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ శంకుస్థాపన

భూమిపుత్ర ,నిజామాబాద్:



తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన జనగర్జన సభలో మోదీ ప్రసంగించారు. తెలంగాణలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఆస్పత్రులు, రైల్వేలైన్లు నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో 4 వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి రానుంది. పవర్ ప్లాంట్‌తో తెలంగాణలో ఎంతో మార్పు రానుంది. పెద్దపల్లి పవర్ ప్లాంట్‌ను శరవేగంగా పూర్తిచేశాం.ప్లాంట్ నుంచి తయారయ్యే విద్యుత్‌లో.. అధిక భాగం తెలంగాణకే కేటాయిస్తాం. ప్లాంట్ శంకుస్థాపన చేసింది నేనే.. ప్రారంభించింది నేనే.మా గ్యారంటీలకు ఇదే నిదర్శనమని మోదీ వ్యాఖ్యానించారు. తెలంగాణకు అండగా ఉంటాం. ఇక్కడి ప్రజల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను బీజేపీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. బీజేపీ ప్రభుత్వం శంకుస్థాపనలే కాదు.. ఆ పనులను కూడా సకాలంలో పూర్తి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. తెలంగాణ ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు మేము కృషి చేస్తున్నాం. త్వరలో భారతీయ రైల్వే 100 శాతం ఎలక్ట్రికేషన్ అవుతుంది. ఇది మా వర్క్ కల్చర్ అని చెప్పారు. బీబీ నగర్‌లో నిర్మిస్తున్న ఎయిమ్స్ భవనం పనులు చాలా తొందరగా పూర్తవుతున్నాయని.. ప్రజలంతా మేము చేసిన పనులను చూస్తున్నారని మోదీ పేర్కొన్నారు.

నిజామాబాద్ జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.8 వేల కోట్ల విలువైన పనులకు వర్చువల్ విధానంలో

05



ఓటుకు నోటు కేసులో రేవంత్‌కు చుక్కెదురు

విచారణకు నిరాకరించిన సుప్రీం ధర్మాసనం

తిరిగి హైకోర్టుకు చేరిన కేసు వ్యవహారం

భూమిపుత్ర, న్యూఢిల్లీ

ఓటుకు నోటు కేసులో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి

05

ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో కంపించిన భూమి



6.2 తీవ్రతతో సంభవించిన భూకంపం

భూమిపుత్ర, న్యూఢిల్లీ :

ఉత్తరభారతాన్ని భూ ప్రకంపనలు వణికించాయి. ఢిల్లీ పరిసర ప్రాంతాలు వణికిపోయాయి.. భూకంపం బలమైన ప్రకంపనలను అనుభవించారని మీకు తెలియజేద్దాం, అయితే కార్యాలయాలలో కూడా ఫ్యాన్లు, లైట్లు వణుకుతున్నట్లు కనిపించాయి. ఢిల్లీతో పాటు హర్యానా,ఉత్తరప్రదేశ్.పంజాబ్‌లో కూడా భూమి కంపించింది. చాలామంది జనం భయంతో పరుగులు పెట్టారు. నేపాల్‌లో 6.2 తీవ్రతతో సంభవించిన


05

భారత్- కెనడాల మధ్య వివాదంపై భారత్ కఠిన నిర్ణయం

దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవాలని కెనడాకు భారత్ హెచ్చరిక!

భూమిపుత్ర, న్యూఢిల్లీ :

భారత్– కెనడాల మధ్య దౌత్యపరమైన వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో భారత్ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కఠినమైన వైఖరిని తీసుకున్న భారత్.. కెనడా తన 41 మంది దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించాలని కోరింది. అక్టోబర్ 10లోగా 41 మంది దౌత్యవేత్తలను రీకాల్ చేయాలని కెనడాను భారత్ కోరినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రకటన తర్వాత రెండు దేశాల మధ్య వివాదం వెలుగులోకి వచ్చింది. ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వం ప్రమేయం ఉందని ఆరోపిస్తూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో గత వారం ఒక ప్రకటన ఇచ్చారు. అయితే, భారతదేశం ఈ వాదనలను పూర్తిగా తిరస్కరించింది, వాటిని అసంబద్ధంగా పేర్కొంది. రాజకీయ దురుద్దేశంతో కెనడా ఈ ఆరోపణలు చేసినట్లు



ఖండించింది. అక్టోబర్ 10 తర్వాత దేశం విడిచి వెళ్లాల్సిందిగా కోరిన కెనడా దౌత్యవేత్తల అధికారాలను రద్దు చేస్తామని భారత్ బెదిరించినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయని ఫైనాన్షియల్ టైమ్స్ నివేదించింది.ఇండియాలో కెనడాకు చెందిన 62 మంది దౌత్యవేత్తలు ఉన్నారు. మొత్తం కెనడా దౌత్యవేత్తల సంఖ్యను 41కి తగ్గించాలని భారత్ పేర్కొంది. అయితే ఈ విషయంపై భారత్, కెనడా విదేశాంగ మంత్రిత్వ శాఖలు ఇంకా స్పందించలేదు. కెనడా మొదట భారతీయ దౌత్యవేత్తలపై హింస, బెదిరింపు వాతావరణాన్ని సృష్టించిందని భారత విదేశాంగ

05

గుర్రం జాషువా ముంతాజ్ మహల్ – కావ్య సౌందర్యం

వారం వారం జాషువా సాహిత్యం

సాహిత్యం

భూమిపుత్ర,సాహిత్యం:

ప్రపంచంలోని ఏడు వింతలలో ఒక వింతగా ఆగ్రాలోని ముంతాజ్ మహల్ గురించి చెప్తారు. దీనిలోని మహా సౌందర్యమే ఇలా గొప్పగా చెప్పుకోవడానికి ప్రధాన కారణం. మరలా అటువంటి తాజ్ మహల్ మరొకటి నిర్మించలేరని దాని మాదిరి(replica)గానే వచ్చిన వాటిని చూసినప్పుడు అనిపిస్తుంది. ఔరంగాబాద్ లో కూడా దీని రెప్లికా తాజ్ మహల్ ఉంది. అగ్రాలో ఉన్న ఒరిజినల్ తాజ్ మహల్ సౌందర్యం దానిలో కనిపించదు. కానీ, అంతే లేదా అంతకంటే ఎక్కువగా తాజ్ మహల్ సౌందర్యాన్ని 'ముంటాజ్ మహల్" పేరుతో 1943లో గుర్రం జాషువా 129 పద్యాలతో ఒక ఖండ కావ్యాన్ని వర్ణించారు. ఈ పద్యాలతో పాటు కృతి శ్రీకర్తకు సంబంధించిన ఆణిముత్యాలు లాంటి మరికొన్ని పద్యాలు కూడా ఈ కావ్యంలో ఉన్నాయి. దీనితో పాటు 'తాజ్ మహల్' పేరుతో జాషువా రచించిన కొన్ని పద్యాలు విడిగా కూడా దొరుకుతున్నాయి. ముంటాజ్ మహల్ కావ్యాన్ని వర్ణించే ముందు కావ్యా నేపథ్యాన్ని, అది రాయడానికి గల కారణాలను కవి ఒక 'భూమిక'ను వచనంలో వివరించారు.

షాజహాన్ తన భార్య ముంతాజ్ పేరుతో నిర్మించిన ముంతాజ్ మహల్ సమాధి ప్రపంచంలోనే ఒక గొప్ప కళాఖండమైతే, ఆ దంపతుల హృదయ స్పందనలను, దాంపత్యంలోని అనురాగాన్ని వినిపించే గొప్ప రసభరిత కావ్యంగా జాషువా ముంతాజ్ మహల్ కావ్యాన్ని వర్ణించారు. షాజహాన్ నిర్మించిన ముంతాజ్ మహల్ భవనం కదలకుండా అక్కడే ఉంటుంది. అక్కడకు వెళ్ళిన వారికి మాత్రమే ఆనందాన్ని కలిస్తుంటే, మహాకవి జాషువా వర్ణించిన ముంతాజ్ మహల్ కావ్యం మాత్రం ప్రతి ఒక్కరినీ ఆ వర్ణనలతో నిత్యం సౌందర్య భరితం చేయగలుగుతుంది. భారత దేశానికి మరింత కీర్తితెచ్చిన వాటిలో ముంతాజు మహలు ఒకటి. దీన్ని దర్శించిన తర్వాత జాషువా తన అనుభూతిని రంగరించి రాసిన కావ్యం. ఇది కేవలం షాజహాను-ముంతాజులు మధ్య ఉండే ప్రేమానురాగాలే కాదు, ప్రతీ భార్యా భర్తా మధ్య ఉండవలసిన అనురాగబంధం తెలిసేలా వర్ణించాడు.

1632లో మొదలై 1653 నాటికి తాజమహల్ నిర్మాణం పూర్తయినట్లుగా చెప్తారు. దీన్ని 1628 నుండి 1658 వరకు పరిపాలించిన 1631వ సంవత్సరంలో షాజహాన్ చక్రవర్తిగా ఉన్న కాలంలో మొఘల్ సామ్రాజ్యం గొప్ప సంపదతో ఉండేది. ఆ సమయంలో షాజహాన్ మూడవ భార్య అయిన ముంతాజ్ మహల్ వారి పధ్నాలుగో సంతానం గౌహరా బేగానికి జన్మనిస్తూ మరణించడంతో షాజహాన్ విచారంతో నిండిపోయాడు. చివరి దశలో ఉన్న ముంతాజ్, షాజహాన్‌ను ప్రపంచంలో ఎవరూ ఇంతవరకు చూడని అత్యంత సుందరమైన సమాధిని తనకోసం నిర్మించమని కోరింది. షాజహాన్ తన భార్య కోరిక సమ్మతించి ఆమె మరణించిన ఒక సంవత్సరం తరువాత 1632వ సంవత్సరంలో తాజ్ మహల్ నిర్మాణాన్ని ప్రారంభించాడు. ఇది చరిత్ర చెబుతున్న విషయం. జాషువాగారి 'తాజ్ మహల్' ఒక ఖండకావ్యం అనుకున్నాం కదా. 'ఖండకావ్యం అంటే ఒక చిన్న రస ఖండం. ఒక అమృత గుళిక, రసగుల్లా వంటిద'ని వైతాళికులులో ముద్దుకృష్ణ అభిప్రాయ పడ్డారు. ఈ కావ్యంలోని ప్రతి పద్యమూ అంతే రసగుళికల్లా ఉన్నాయి.

ఈ కావ్యాన్ని తిక్కవరపు రామిరెడ్డిగారి తల్లి శ్రీమతి లింగమాంబగారికి అంకితం చేశారు జాషువ.

ఆ.వె.
నీవు బ్రతికియుండ నీవాంఛితార్థముల్
దీర్చుశక్తి లేక దిగులు వడితి
వేయి నగలకన్న వెలగల్గు కృతిభూష
నంపుచుంటి స్వీకరింపుమమ్మ!

అని కావ్యాన్ని అంకితం ఇవ్వడంతో పాటు పరోక్షంగా తన కావ్యం గొప్పతనాన్ని కూడా గుర్రం జాషువా ఈ పద్యంలో తెలిపారు. తన కృతికి ధన సహాయం చేసి ప్రచురించిన కవి, విమర్శకుడు తిక్కవరపు రామిరెడ్డి గారిని సహృదయ సాహితీ వేత్తగా, విమర్శకుడిగా అభివర్ణిస్తూనే ఆయనను వేయి సంవత్సరాలు జీవించాలని కవి ఆశీర్వదించారు.

సీ. పలుకులోఁగలుగునిశ్చలతఁజేతలవి
నిర్ధారింపఁజాలు నాదర్శమూర్తి
విశ్వంబుమఁలపించు నైశ్వర్యలక్ష్మి చే
విఙ్ఘవీఁగని క్షమావిస్తృతుండు
ఉన్నతోన్నతములై యుజ్వలించెడు
వినూతన భావసత్కళావనధిరాజు
గణనకెక్కిన కావ్య గుణదోషములను
విమర్శించు పాండితీ మండితుండు.
ఆ.వె. స్వీయ దేశహితవిశిష్టాశయంబులు
గలుగు స్వచ్ఛమైన తెలుఁగువాఁడు
దొడ్డగుణములున్న రెడ్డిజమీదారు
ప్రబలుగాత వేయి వత్సరములు

ఈ పద్యంలో తిక్కవరపు రామిరెడ్డి గారి సాహితీ వ్యక్తిత్వంతో పాటు ఆయన ఔదార్యం చక్కగా వర్ణితమైయ్యింది. అంకిత పద్యాలలో కవులు సర్వసాధారణంగా అతిశయోక్తులతో వర్ణించటం సహజమే. కానీ, తిక్కవరపు రామిరెడ్డిగారు గొప్ప సాహితీవేత్త కూడా! ఆ విషయాలను ఈ పద్యంలో జాషువా ఎంతో సహజంగా వర్ణించారు.

ముంటాజ్ మహల్ ఒక చారిత్రక కావ్యం:

జాషువా తనకు నచ్చిన కొన్ని చారిత్రక అంశాలను తీసుకొని చిన్నచిన్న ఖండికలుగా రాసిన రచనలు కూడా ఉన్నాయి. వీరాబాయి అనే రూపకాన్నీ, చిన్ననాయుడు అని నవలను, మరికొన్ని రచనలను చారిత్రకంగా రాసిన రచనలుగానే చెప్పుకోవచ్చు. శివాజీ అనే పద్య కావ్యాన్ని కూడా జాషువా రచించారు. ఈ మార్గంలోనే ముంటాజ్ మహల్ అనే ఖండ కావ్యం వెలువడింది. అయితే, చారిత్రక అంశాలను విస్మరించకుండానే కావ్యంలో రసాస్వాదనకు అనుగుణంగా కొన్ని కల్పనలు చేయడం జాషువా చారిత్రక రచనల్లోని ఒక ప్రత్యేకత.

ముంతాజ్ మహల్ కావ్యాన్ని అయిదు రకాలుగా విశ్లేషించుకోవచ్చు.

1.షాజహాన్ ముంతాజి సౌందర్యానికి మోహితుడు కావడం. అది బాహ్య సౌందర్యం. కానీ తర్వాత ఆ మోహం ప్రేమగా మారుతుంది.దీన్ని కవి ఎంతో సహజసుందరంగా వర్ణించాడు.

2.భార్యాభర్తల మధ్య నిజమైన అనురాగానికి ప్రతీకగా జీవించడమెలాగా ఈ కావ్యంలో వర్ణించాడు.

3.ఆమె మరణించిన తర్వాత భర్త షాజహాన్ మానసిక స్థితిని కవి హృదయాల్ని కదిలించేలా వర్ణించాడు.

4.చారిత్రక విషయాన్ని కావ్యంగా రచించడంలో కవి నిపుణత. కల్పన, స్వప్నవృత్తాంతం. ముఖ్యంగా ప్రతిపద్యం భావుకతతో ఔచిత్యమంతంగా వర్ణించడం ఒక ప్రత్యేకత.

5.లౌకికమైన సౌందర్యానికీ, అలౌకిక సౌందర్యానికి మధ్య గల తాత్విక ఆలోచనలు. ఇక్కడే భారతీయ కావ్య సంప్రదాయాలు, భారతీయుల ఆలోచనలు కవి వ్యక్తీకరణలో వ్యక్తమయ్యేలా అభివ్యక్తీకరించాడు.

1.కవి వర్ణనలో ముంతాజి సౌందర్యం:

నూర్జహాన్ గా ప్రసిద్ధిపొందిన మెహరున్నీసాకు మేనగోడలు ముంతాజి. కవి ఈమె రూప సౌందర్యాన్ని దృశ్యాత్మకం చేసిన తీరు అద్భుతం.

"అతివ చక్కదనము నభివర్ణనము సేయ
కలము సాగదెట్టి కవివరులకు
చేయి యాడదెట్టి చిత్రకారులకును
చెలువ చెలువ మెల్ల జలుకరింప"

కవి ఊహకే అందనంత సౌందర్యమట ముంతాజిది. అందువలన కవులు అనేక వర్ణాలు చేసి కూడా మరలా ఆ వర్ణన సరిపోదనుకుంటు అలా ముందుకు వెళ్లలేనటువంటి ఒక సందిగ్ధంలో కవి ఉన్నాడని చెప్పటం ఆమె సౌందర్యాన్ని అక్షరాలలో అందించలేనట్లు కవి తపన పడుతున్నాడనే సూచన చేస్తున్నాడు జాషువా. ఇటువంటి తపనే చిత్రకారుడుకి కూడా ఉంటుంది. అంటే ఆమె సౌందర్యాన్ని బంధించలేనంత సౌందర్యం అనేది ఇక్కడ జాషువా తెలియజేయా లనుకుంటున్న గొప్ప ఊహ.

2. దంపతుల మధ్య ఉండవలసిన సఖ్యత:

ముద్దులరాణి మాటకు విభుండెదురాడడు, తేని
యాన క
ముద్దియ మాఱుపల్క దదెపో! సహవాస"
మటంచునిత్యమున్
బెద్దలు ప్రస్తుతింప నతివేల సుధాప్రణయైక
రాజ్యపుం ధరలు
గద్దె నలంకరింతురు మొగల్ మగలమ్మహనీయ
దంపతుల్

భార్యా భర్తల మధ్య ఉండే అనురాగం:

సీ. ఆ సతీపతులు గాఢాశ్లేషములనుండి
జారిపోయిన నిమేషంబు లేదు
ఆ దంపతులకు నాహ్లాదంబు గూర్పక
తొలఁగిన వెన్నెల తునకలేదు
ఆ ప్రేమజీవుల యనురాగవృద్ధికై
రుత మొనర్పని పరభృతము లేదు
ఆ శుభాకృతుల నెయ్యంపు ముద్దులచేత
తీపి కెక్కని ద్రాక్షతీఁగ లేదు

ఆ.వె. అవధి లేని వారి యానంద కేళికిఁ
దోడుపడని పూదోట లేదు
వారి కూర్మిపెంపు వలచి వర్ణనజేసి' అనడం ద్వారా మరి ఇరువురి మధ్య ఉండే అనురాగాన్ని పద్యంలో అద్భుతంగా వర్ణించ గలిగాడు. ఇది కేవలం ముంతాజి,షాజహాన్ లకు మాత్రమే చెందింది కాదు. ప్రతి భార్యా భర్తల మధ్య ఉండవలసిన అనురాగంగా భావించి చేసిన వర్ణన.

3. ముంతాజి మరణించిన తర్వాత భర్త షాజహాన్ మానసిక స్థితి.

ముంతాజి మరణించిన తర్వాత షాజహాన్ పరిపరి విధాలుగా దు:ఖించిన సన్నివేశాలు తన భార్య దూరమైనప్పుడు భర్త పడేమానసిక వ్యథను హృదయాన్ని కదిలించేలా వర్ణించాడు కవి. ఈ జీర్ణ అస్థిపంజరాన్ని ఏవిధంగా ఈడ్వగలను? అని బాధ పడ్డంలో జాషువా ఒక సామాన్య భర్త పడే వేదనకు షాజహాన్ ద్వారా అక్షరరూపమిచ్చాడు. షాజహాన్ జీవితం ఒక నాటకరంగంగా కనిపిస్తుంద నుకుంటాడు. జీవితేశ్వరి ఎడబాటు తీవ్రమైన ఆవేదనను కలిగిస్తుంది. ఈ విశ్వవలయం అంతా మాయావృతమైందనడంలో భర్తవేదన తారాస్థాయికి తీసుకెళ్ళాడు కవి.

"జీవన తారవై యమరసీమల నీవు సుముజ్జ్వలింప
మా
యావృతమైన విశ్వ వలయంబున,శాశ్వత
శోకమూర్తినై
జీవితమూని, యాచరమ జీవిత నాటకరంగమెక్కి
వా
పోవుచునుంటి నీవిధుర భూమిక తోడ
కిరీటధారినై"

అని వర్ణించాడు.

ఈశ్వరుడు ఏ కారణం వల్లనో ప్రతిమ అనే అచ్చును నాశనం చేశాడనీ, తనను శిక్షించడానికో, ప్రపంచానికి వైరాగ్యాన్ని నేర్పే ప్రయత్నమో లేకపోతే మొగల్ సామ్రాజ్య సింహాస శ్రీలకు ఆయుర్బలం నశించడానికో ముంతాజి నా తన నుండి దూరం చేశాడని బాధపడతాడు. ఆమె మరణం ప్రపంచమంతటికీ దుఃఖకారణంగా భావిస్తాడు షాజహాన్. అంతే కాదు– మృత్యువు అనే అర్ణవమునకు (సముద్రానికి) ఆమెను అవతలి ఒడ్డుకి చేర్చేశాడనీ, తనని మాత్రం దుఃఖమనే ఒడ్డునే నిలిపేశాడననీ, తమ మాటలు ఒకరికొకరు వినబడకుండా పోయాయని ఆవేదన చెందుతాడు. 'నాదు నేత్రయుగళి నాట్యమాడెడు నిన్ను, ఎట్లు దొంగిలించెనీశ్వరుండు' అనడంలో జాషువా భావుకత శిఖరప్రాయంగా కనిపిస్తుంది. ఎప్పుడూ తన రెండు కళ్ళల్లోనే కదిలే తన భార్యను దేవుడు దొంగిలించాడట. అందుకనేనేమో మనం మన కళ్ళను ఎప్పటికప్పుడు కనురెప్ప వేస్తూ ఉంటామనే భావన స్ఫురించేలా గొప్ప కవిత్వాన్ని ముంతాజ్ మహల్ కావ్యంలో వర్ణించాడు.

4. చారిత్రక విషయాన్ని కావ్యంగా రచించడంలో కవి నిపుణత- కల్పన:

ముంతాజికి వచ్చిన స్వప్నవృత్తాంతం:

ముంతాజ్ కి 14 మంది సంతానం. వాళ్లలో ఎనిమిది మంది జన్మించిన తర్వాత బాల్యంలోనే చనిపోయారు. మిగిలిన ఆరుగురు లో నలుగురు మగవాళ్ళు ఇద్దరు ఆడపిల్లలు. షాజహాన్–ముంతాజులకు పుట్టిన వాడే ఔరంగజేబు. ఔరంగజేబు తన తండ్రిని జైల్లో పెడతాడనే అంశాన్ని ఒక కల రూపంలో వర్ణించాడు జాషువా. ఆకాశము నుండి ఒక తోకచుక్క భూమిపై పడిందనీ, అది అశుభానికి తార్కాణమనీ వర్ణిస్తాడు జాషువా. ఆ తర్వాత ఆమె చనిపోయినట్లు వర్ణించాడు.

ఒక పిచ్చివాని పాత్ర: జగదీశ్వరుడే పిచ్చివాడేమో:

ముంతాజ్ మహల్ కావ్యంలో అన్ని అంశాలనూ చారిత్రక క్రమంలో చెప్పినప్పటికీ, ఒక పిచ్చివాని పాత్రను ప్రవేశపెట్టడం మాత్రం కవి చేసిన కల్పన. ఆ విషయాన్ని జాషువా తన కావ్య నేపథ్యంలో కూడా చెప్పుకున్నారు. అది కావ్య సౌందర్యానికి దోహదం చేస్తుందని భావించినట్లే, షాజహాన్ తన భార్య ముంతాజ్ మహల్ రూపకల్పనకు ఆ పిచ్చివాని రూపంలో ఒక భగవంతుడే వచ్చి, ఆ రూపాన్ని ప్రదర్శించి వెళ్ళిపోయినట్లు కల్పించాడు కవి.

సుల్తాను పరిపరివిధాల దుఃఖించి చివరికి తన మనోవల్లభకు స్మారక మందిరాన్ని నిర్మింప నిశ్చయించుకొని 'మచ్చుబొమ్మల' కోసం ఊరూర చాటిస్తాడు. అంతలో చాలామంది సుల్తానుకు సువర్ణం, రత్నాలు మొదలైన విలువైన వస్తువులను కానుకలుగా సమర్పిస్తారు. ఆదేశంలోని ఒక మహాదరిద్రుడు తన శిల్పకళా చాతుర్యంతో ఒక మచ్చుబొమ్మను సుల్తాను దగ్గరకు తీసుకొస్తాడు. అది సుల్తాను ఊహ శిల్పానికి సరిపోయింది. ఆ సందర్భంలో, కళలకు కులంతో పనిలేదనీ, సర్వమానవులను కళానుభవం వరిస్తుందని కళలల్లోని సౌందర్యానుభూతిని సర్వసమానత్వ దృష్టిగా ప్రశంసించాడు.

ఆ దరిద్రుడును భార్యా వియోగియే. ఆమెకు ఇది ప్రేమ చిహ్నం కాగ పసిడిరేకులతో కట్టించాల నుకొంటూ, ఊరూర తిరుగుతూ బిక్షమెత్తుకొంటూ ప్రేమోన్మాదియై తిరుగుతున్నాడు. ఆ మచ్చుబొమ్మ శ్మశానం లోని భస్మంతో చేయబడిందనడం జాషువా వర్ణనలోని ఒక విశేషం.

నిండుకొలువులో ఆ పిచ్చివాణ్ని పిలిచి, చక్రవర్తి సన్మానించి బంగారు, రత్నాలను బహుమతి నిస్తే, వాడు వాటిని తిరస్కరిస్తాడు. 'నావలెనె వియోగబాధా జీవులైన మీకీ విప్రయోగి కాన్క ముదావహమయి చిత్తశాంతి కనుకూలించు' నని అందరు ఆశ్చర్యపడేటట్లుగా సభనుండి వెంటనే వెళ్ళిపోతాడు. చక్రవర్తికి అతడు మానవాకృతిలో ఉన్న జగదీశ్వరునిగనో, పయిగంబరునిగనో తోచాడని కవి వర్ణిస్తాడు. జాషువా ఈ కావ్యంలో అనేక సార్లు విధిని, దైవాన్నీ స్మరించడం కనిపిస్తుంది.

పాదుషా కడగొట్టు కుమారుడైన ఔరంగజేబుకు సంబంధించిన వర్ణన కూడా ఈ కావ్యంలో ఉంది. "ఔరంగజేబు తండ్రిని చెరసాల యందుంచిన తీరు పరోక్షంగా షాజహాను కళారాధనను, ఔరంగజేబు హింసాకాండను వర్ణించి తాజమహలుకు, షాజహానుకు అపారమైన కీర్తి తెచ్చిపెట్టారు. నవయుగ కవి చక్రవర్తి జాషువా" అని డా.జి.వై.ప్రభావతిగారు ఒక వ్యాసంలో వ్యాఖ్యానించారు. [విశ్వనాథ, జాషువా శతజయంతి ఉత్సవ ప్రసంగాలు, 1994-95., జాషువా ముంతాజ్ మహల్ కావ్య సౌందర్యం [వ్యాసం], పుట:169-179]

తాజ్ మహల్ కావ్యంలో గుర్రం జాషువా భారతీయ కావ్య రచనా సంప్రదాయాలను పాటించాడు.

ఒకపిచ్చివాడి పాత్రను కల్పన చేయడంలో కవి భావుకతకు, దాన్ని కావ్యంలో ఔచిత్యమంతంగా మలచడానికి చేసిన ప్రయత్నంగా తెలుస్తుంది.

ఔరంగజేబు పుట్టేటప్పుడు తల్లికి ఒక కల రావడం, అది ఒక అశుభ శకునంగా కవి వర్ణించాడు. ఇది కావ్య వర్ణనల్లో జరిగే ఒక సంప్రదాయం. కావ్య సౌందర్యానికి ఇలాంటి కల్పనలు, వర్ణనలు మరింత మెరుగులు పెడతాయి.

ముంతాజి గొప్పతనాన్ని షాజహాన్ ఎలా భావించాడో వర్ణిస్తూ కవి ఆమె మరణించడం వల్ల భూదేవికి విలువ పెరిగిందట. ఆమెను తన గర్భంలో దాచుకోవడం వల్ల మహికి (భూమికి) రత్నగర్భాఖ్య అనే పేరు సార్థకమయ్యిందట. అంటే ముంతాజి ఒక రత్నంలాంటిదని కవి ఉత్ప్రేక్షిస్తున్నాడు. అంతే కాదు ఆమె తలపై ధరించినందువల్లనే ఒక బొగ్గు కూడా కోహినూరు వజ్రం కాగలిగిందని వర్ణిస్తాడు కవి. వజ్రాలు కూడా భూమి నుండే వస్తాయి. అవి తొలి దశలో బొగ్గులుగానే ఉంటాయి. కొన్ని వేల సంవత్సరాలకు అవి వజ్రాలవుతాయని చెప్తారు. ఆమె సాంగత్యం వల్ల అల్పవస్తువుకి కూడా అనల్పమైన వైభవం సంప్రాప్తిస్తుందని ధ్వని. ఆ పద్యం చూడండి.

'నిన్ను నుదరంబులో దాచుకొన్న మహికి
రత్నగర్భాఖ్య నేఁడు సార్థక్యమయ్యె
నీవు తలమీఁద దాల్చి మన్నించు కతన
వసుధ నొకబొగ్గు కొహినూరు వజ్రమయ్యె'

5.లౌకికమైన సౌందర్యానికీ, అలౌకిక సౌందర్యానికి మధ్య గల తాత్విక ఆలోచనలు:

రాణి విడిచిపోయె రాజు నొంటిరిఁజేసి
రాజు విడిచిపోయె రాజ్యరమను
రాజ్యరమయు విడిచె రాజులఁబెక్కండ్ర
తాజి విడువలేదు రాజసంబు (ముంటాజ్ మహల్, చివరిపద్యం)

షాజహాను–ముంతాజి ఆదర్శ దంపతులుగా జీవించారు. వారిరువు ఒకరినొకరు విడిగా మరణించి ఉండొచ్చు. కానీ వారిరువురి కీర్తీ తాజమహల్ లో ఒక్కచోటో వెలుగొందుతుంది. అది నిత్య నూతన కాంతులతో వెలుగొందుతూనే ఉంది. భార్య పట్ల భర్తకుండే ప్రేమను చాటుతూనే ఉంది.సామ్రాజ్యాలు అంతరించవచ్చు. ప్రేమ సామ్రాజ్యాలు అంతరించకుండా ఎందరిలోనో స్ఫూర్తి దాయకంగా వెలుగొందుతూనే ఉంటాయని జాషువా 'ముంటాజ్ మహల్' కావ్యం ఒక గొప్ప సందేశాన్నిస్తుంది. ఇదే విషయాన్ని ముంతాజి తన చివరికాలంలో ఇలా అంటుంది.

'ఈ సుఖ దుఃఖ మిశ్రమ మహీవలయం బను సత్రశాలలో
నీ సతినై ముగించితిని నేటికి నాదు ప్రవాసయాత్ర, యో
ధీసముపేత! యిట్టి పరదేశుల చెల్మి తిరంబు గాదు, క్ష్మా
వాస కథావిశేషములు స్వాప్నికముల్, జపలావిలాసముల్'

పై మాటలు ముంతాజి అవసానకాలంలో తన ప్రభువుతో పలికినవి. ఇహసుఖాలు శాశ్వతాలు కావు. భువిలోని కథావిశేషాలన్ని స్వప్న మాత్రాలు. చంచలములైన విలాసాలు మాత్రమే– అనే ఒక నగ్నసత్యాన్ని కవి ముంతాజి పాత్ర ముఖంలో వెల్లడించారు. భౌతికమైన తాజ్ మహల్ కి అక్షరరూపమిచ్చి షాజహాన్– ముంతాజిలను మనముందు నిలుపుతుంది.

ముంతాజ్ మహల్







ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు,
అధ్యక్షులు,తెలుగు శాఖ,
యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్,
హైదరాబాద్-500 046
ఫోన్: 91826 85231

మరోమారు ఢిల్లీకి సిఎం జగన్

6న ఢిల్లీలో మోడీ,అమిత్ షాలతో భేటీ

భూమిపుత్ర ,అమరావతి :

ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు హోంమంత్రి అమిత్ షాను కూడా కలిసే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత సీఎం జగన్ ఢిల్లీ వెళ్లాలనుకున్నారు. కానీ అప్పట్ల అపాయింట్‌మెంట్లు ఖరారు కాకపోవడంతో వెళ్లలేదు. ఈ సారి ఖరారు కావడంతో ఢిల్లీ టూర్ పెట్టుకున్నారని చెబుతున్నారు. సీఎం జగన్ రెండు రోజుల పాటు ఢిల్లీ పర్యటనలో ఉండే అవకాశం ఉంది. ఏపీలో ముందస్తు ఎన్నికలపై కొంత కాలంగా చర్చజరుగుతోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సైతం.. అక్టోబర్ నెలలోనే వస్తుండటం.. అది కూడా ఆరు నుంచి ఏనిమిదో తేదీ మధ్యన రిలీజ్ కావొచ్చనే సమాచారం వస్తున్న క్రమంలోనే.. ఏపీ సీఎం జగన్ ఢిల్లీ టూర్ షెడ్యూల్ ఖరారు కావడంతో మరోసారి చర్చ ప్రారంభమయింది. అయితే ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు జరగాలంటే ముందు అసెంబ్లీని రద్దు చేయాలి. నోట్ఫి÷ చేయాలి. ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈసీ స్వయంగా పర్యటించి సంతృప్తి చెందాలి. ఆ తర్వాతే ఎన్నికలు నిర్వహిస్తారు. ఇవాళ అసెంబ్లీ రద్దు చేసి.. రేపు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం అనేది సాధ్యం కాదని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. ఏపీలో ముందస్తు ఎన్నికలు వస్తాయని ప్రచారం ఎప్పటి నుంచో ఉంది. ఈ వార్తలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఖండిస్తూ వస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం ఏపీలో ఎన్నికల 2024 ఏప్రిల్ నెలలో జరగనున్నాయి. ఈ క్రమంలోనే ఏడు నెలల ముందు టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్ట్ చేయటం సంచలనంగా మారింది. ఇలాంటి సమయంలో జగన్ ఢిల్లీకి వెళ్లి మోదీ, అమిత్ షాలతో భేటీ అవుతుండటంతో.. ఎన్నికలతోపాటు చంద్రబాబు అరెస్టు వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. చంద్రబాబు అరెస్టుకు దారి తీసిన పరిణామాలు, శాంతిభద్రతల పరిస్థితుల గురించి ప్రధాని మోదీకి సీఎం జగన్ నివేదిక ఇచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. మరో వైపు ఏపీ ప్రభుత్వం తీవ్రమైన నిధుల కొరతను ఎదుర్కొంటోంది. అప్పులకోసం ప్రతీ వారం ఆర్బీఐ వద్ద బాండ్లు వేలం వేస్తున్నా.. నిధుల కొరత వెంటాడుతోంది. కాంట్రాక్టర్లకు పెద్ద ఎత్తున బిల్లులు చెల్లించాల్సి ఉంది. వచ్చే జనవరిలోపు రూ. పదిహేను వేల కోట్లు బిల్లులు చెల్లింపులు చేయాల్సి ఉందని భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆ నిధుల సమీకరణ కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పెట్టనున్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి రూ. పది వేల కోట్ల వరకూ ఇస్తారని భావిస్తున్నారు. మరికొన్ని అంశాల్లోనూ కేంద్రం నుంచి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రానికి సీఎం జగన్ విజ్ఞప్తులు చేసే అవకాశం ఉంది.

పవన్ కళ్యాణ్‌కు అస్వస్థత

వెన్ను నొప్పితో వెనుదిరిగిన జనసేనాని

భూమిపుత్ర ,మచిలీపట్నం

వారాహి విజయ యాత్ర నిర్వహిస్తున్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. కృష్ణా జిల్లాలోని మచిలీపట్నంలో జనవాణి కార్యక్రమం నిర్వహిస్తున్న పవన్ మరోసారి తన సమస్య తిరగబెట్టడంతో మధ్యలోనే వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ వెన్నునొప్పి సమస్యతో బాధ పడుతున్నారు. తాజాగా జనవాణిలో పాల్గొన్న పవన్ ప్రజల నుంచి సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు తీసుకుంటున్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న పవన్ కళ్యాణ్ ‌ను వెన్ను నొప్పి మొదలైంది. కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నా వెన్ను నొప్పి తగ్గకపోవడంతో జనవాణి కార్యక్రమం మధ్యలోనే పవన్ కళ్యాణ్ వెళ్లిపోవాల్సి వచ్చింది. పవన్ ఆరోగ్యంపై జనసైనికులతో పాటు ఆయన అభిమానులు ఆందోళకు గురవుతున్నారు. గబ్బర్ సింగ్ సినిమా షూటింగ్ సమయంలో పవన్ కళ్యాణ్ గాయపడ్డారు. తన వెన్ను పూసకు గాయం కాగా, ఆ నొప్పి తరచూ తనను వేధిస్తోందని 2019లోనే జనసేనాని పవన్ ప్రకటించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రచారం చేస్తుండగా వెన్ను నొప్పి తీవ్రమైందని పవన్ తెలిపారు. ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా, ఎన్నికల ర్యాలీలలో పాల్గొనడం సభలు నిర్వహించడంతో వెన్ను నొప్పి అధికమైందని స్వయంగా పవన్ ఓ ప్రకటనలో వెల్లడించారు. చికిత్స తీసుకున్నప్పుడు కాస్త ఉపశమనం ఉంటుండగా, పవన్ వరుస కార్యక్రమాలు, సభలలో పాల్గొంటే నొప్పి తిరగబెడుతోందని జన సైనికులు చెబుతున్నారు. పెడనలో జరగనున్న వారాహి యాత్రలో అలజడి సృష్టించేందుకు వైఎస్ఆర్‌సీపీ గూండాలు, రౌడీలతో ప్రయత్నిస్తోందని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. రాళ్ల దాడులు చేసి రక్తపాతం సృష్టించాలని అనుకుంటున్నారని మచిలీపట్నంలో ఆరోపించారు. ఈ అంశంపై తనకు స్పష్టమైన సమాచారం ఉందని.. వైసీపీ వాళ్లు ఎంత రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దని పార్టీ శ్రేణులను కోరారు. వారాహి యాత్రపైకి రాళ్లతో ఎవరైనా దాడులకు వస్తే వారిపై దాడి చేయవద్దని పట్టుకుని పోలీసులకు అప్పగించాలన్నారు. పెడనలో రెండు, మూడు వేల మంది రౌడీముకలు రాళ్ల దాడుల కోసం వచ్చే అవకాశం ఉందన్నారు. పెడనలో జరిగే పరిణామాలకు ప్రభుత్వం, డీజీపీ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పులివెందుల రౌడీయిజం చేయాలని చూస్తే ఊరుకోమని ఈ అంశంపైతమకు స్పష్టమైన సమాచారం ఉందన్నారు. జగన్ రెడ్డి ఇలాంటి పిచ్చి పిచ్చి వేషాలేస్తే భవిష్యత్‌లో దారుణమైన పరిస్థితులు ఉంటాయని గుర్తుంచుకోవాలని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. వారాహి యాత్రలో భాగంగా పవన్ కల్యాణ్ కృష్ణా జిల్లాలో పర్యటిస్తున్నారు. అవనిగడ్డలో బహిరంగసభ తర్వాత రెండు రోజుల పాటు మచిలీపట్నం కేంద్రం జనవాణి కార్యక్రమంతో పాటు పార్టీ నేతలతో సమావేశాలు నిర్వహించారు. బుధవారం పెడన నియోజకవర్గంలో పర్యటించనున్నారు. అక్కడ ఎమ్మెల్యేగా, మంత్రిగా జోగి రమేష్ ఉన్నారు. జోగి రమేష్ గతంలో తన అనుచరులందర్నీ తీసుకుని నేరుగా చంద్రబాబు ఇంటిపైకే దాడికి వెళ్లారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆ తర్వాతే ఆయనకు మంత్రి పదవి లభించిందని ఆరోపించారు. ఏది ఏమైనా కోనసీమలో పవన్ వారాహి యాత్రలోనూ కనీసం 50 మందిని చంపేందుకు రాయలసీమ నుంచి గూండాలను రప్పించారని ఏపీ ప్రభుత్వంపై పవన్ ఆరోపణలు చేయడం తెలిసిందే.

సినీ నటుడు పోసాని కృష్ణ మురళిపై కేసు నమోదు

భూమిపుత్ర ,అమరావతి :

ప్రముఖ టాలీవుడ్ నటుడు, దర్శకుడు, ఏపీ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పోసాని కృష్ణమురళిపై కేసు నమోదైంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై నిరాధారమైన అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు పోసాని ఎదుర్కొంటున్నారు. ఇందుకు సంబంధించి గతంలో జనసేన పార్టీ నేతలు రాజమండ్రి వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో జనసేన నేతలు కోర్టును ఆశ్రయించారు. తాజాగా జనసేన నేతల పిటిషన్‌పై విచారించిన కోర్టు పోసానిపై కేసు నమోదు చేయాల్సిందిగా పోలీసులను అదేశించింది. దీంతో కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు పోసానిపై ఐపీసీలోని 354, 355, 500,504, 506, 5007, 5009 సెక్షన్ల కింద కేసు వన్ టౌన్ లో పోలీసులు కేసు నమోదు చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను, ఆయన కుటుంబాన్ని పోసాని కృష్ణమూర్తి దూషించారని గతంలో జనసేన పార్టీ రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు వై శ్రీనివాస్ ఆధ్వర్యంలో యందం ఇందిరా 2022లో రాజమండ్రి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు స్పందించక పోవడంతో కోర్టును ఆశ్రయించారు. కాగా పోసాని కృష్ణమూర్తిపై కేసు నమోదు కావడం ఇదేం తొలిసారి కాదు. గతంలోనూ పలుమార్లు ప్రముఖులపై నోరు పారేసుకోవడం, పోలీసులు కేసులు పెట్టడం కూడా జరిగింది. నారా లోకేష్‌ను దూషించినందుకు గానూ కోర్టులో పోసానిపై డిఫమేషన్ పిటిషన్ (పరువునష్టం దావా) వేశారు. అయితే తనను కోర్టుల చుట్టూ తిప్పుతూ హత్య చేయాలని కుట్ర చేస్తున్నట్లు పోసాని ఆరోపించారు. కోర్టులో కేసులు నడుస్తున్నా తన పంథామార్చుకోని పోసాని తాజాగా పవన్‌ను, ఆయన కుటుంబాన్ని తనదైన నోటి దురుసుతనంతో ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో తాజాగా మరోమారు ఆయనపై మళ్లీ కేసు నమోదైంది.వైఎస్ఆర్‌సీపీ నేత పోసాని కృష్ణమురళి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్ టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఛైర్మన్‌గా వ్యవహరిస్తోన్న సంగతి తెలిసిందే. ఏపీ ముఖ్యమంత్రి సీఎం జగన్‌కు పోసాని కృష్ణమురళి వీరాభిమాని. రాజకీయాల నేపథ్యంలో ఆయన పలుమార్లు పవన్ కల్యాణ్, మెగా ఫ్యామిలీలో అందర్నీ ఆయన అసభ్యంగా దూషించిన మాటలు ఇప్పటికీ సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉన్నాయి. ఎంతో కాలంగా వైసీపీకి నమ్మకస్తుడిగా పని చేస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఒక్క పదవి కూడా లభించలేదు. ఏపీ ప్రభుత్వం టికెట్ల కేటాయింపు అంశంపై సంప్రదింపులు జరిపినప్పుడు సినీ నటుడు అలీ, పోసానిని కూడా ఆహ్వానించింది. ఆ తర్వాత కూడా పోసాని కృష్ణమురళి సీఎం జగన్‌ను మరోసారి వ్యక్తిగతంగా కలిశారు. ఆ తర్వాత ఆయనకు థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఛైర్మన్‌గా నియమిస్తూ ప్రకటించారు.

కొవ్వొత్తులు, కాగడాల ప్రదర్శనలతో సంఘీభావం

భూమిపుత్ర ,అమరావతి :

చంద్రబాబుకు మద్దతుగా ప్రాంతం, రాష్ట్రం, ఖండం అనే తేడా లేకుండా నిరసన జ్వాలాలు రగులుతూనే ఉన్నాయి. తాజాగా చంద్రబాబుకు మద్దతుగా ఊరువాడా ఏకమై.. మద్దతు ప్రకటించారు. తమ అధినేతకు సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ, కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఇందులో స్వచ్ఛందంగా మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ పార్టీ శ్రేణులు ఆందోళనలు ఉధృతం చేశాయి. విజయవాడ పైపులు రోడ్డు కూడలిలో మహాత్ముని విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో మహిళలు కాగడాలతో నిరసన తెలిపారు. కృష్ణా జిల్లా పెనమ లూరులో కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. కపిలేశ్వరపురంలో మహిళలు కాగడాలతో ర్యాలీ చేపట్టారు. గన్నవరంలోనూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. యనమల కుదురులో లైట్లు ఆపి చిన్నారులు కొవ్వొత్తులు ప్రదర్శిం చారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ, పెనుగంచిప్రోలు, మైలవరంలో మహిళలు కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ గుంటూరులో తెలుగుదేశం చేపట్టిన కాగడాల ర్యాలీ స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. నిరసనలకు అనుమతి లేదంటూ పోలీసులు ర్యాలీని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, టీడీపీ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. మంగళగిరి, దుగ్గిరాల, తాడేపల్లి, తుళ్లూరు మండలాలలో తెలుగుదేశం పార్టీ నేతలు కాగడాల ర్యాలీ నిర్వహించారు. చిలువూరులో మహిళలు, చిన్నారులు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. తుళ్లూరు, మందడంలో రాజధాని రైతులు, మహిళలు కొవ్వొత్తులతో రోడ్డెక్కారు. చినకాకానిలో టీడీపీ నేతల ర్యాలీకి జనసేన కార్యకర్తలు మద్దతు తెలిపి కాగడాల ప్రదర్శించారు.బాపట్ల జిల్లా వ్యాప్తంగానూ నిరసన కార్యక్రమాలు కొనసాగాయి. ఈపురుపాలెంలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. యడ్లపల్లిలో గ్రామస్తులు మొత్తం కొవ్వుతులతో నిరసన తెలిపారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో మహిళలు, చిన్నారులు ఇళ్లల్లో లైట్లు ఆపి కొవ్వుతులు ప్రదర్శించారు. నాయుడుపేటలో ఎమ్మెల్యే బాలా వీరాంజనేయ స్వామి ఇంటి ముందు కొవ్వొత్తులు, దీపాలతో నిరసన తెలిపారు. లింగంగుంటలోనూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు సంతపేటలో మాజీమంత్రి ఆనం రాంనారాయణరెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.చంద్రబాబుతో మేము అంటూ అనంతపురం శ్రీనగర్ కాలనీలోని సిరి బృందావన్ అపార్ట్మెంట్?లో చిన్నారులు, మహిళలు ఇళ్లలోని విద్యుత్ దీపాలు ఆర్పి కొవ్వొత్తులు వెలిగించారు. రామ్ నగర్‌లో టీడీపీ దీక్షా శిబిరం వద్ద నేతలు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. గుంతకల్లులోనూ కొవ్వొత్తుల ర్యాలీ సాగింది.అనంతపురం జేఎన్‌టీయూ సమీపంలో.. అయామ్ విత్ సీబీఎన్ అనే అక్షరాలకు నిప్పు పెట్టి టీడీపీ ఎస్సీ నేతలు, టీఎన్?ఎస్?ఎఫ్? నాయకులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వైఎస్సార్? జిల్లా మైదుకూరులో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. కర్నూలు జిల్లా ఆదోనిలో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర దీపాలతో నిరసన తెలిపారు. నంద్యాల శ్రీనివాస సెంటర్లో జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో మాజీమంత్రులు ఫరూక్, ఏరాసు ప్రతాప రెడ్డి పాల్గొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ టీడీపీ కార్యకర్తలతో కలిసి కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా వేములపూడిలో టీడీపీ నేతలు మానవహారంగా ఏర్పడి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.తెలంగాణలోనూ నిరసనలు: చంద్రబాబుకు సంఘీభావంగా తెలంగాణలోనూ నిరసనలు కొనసాగాయి. హైదరాబాద్ రాయదుర్గం ఖాజాగూడలో కొవ్వొత్తులు ప్రదర్శించారు. నిజాంపేట్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సనత్ నగర్ గాంధీ విగ్రహం వద్ద నల్ల బెలూన్లతో నిరసన చేపట్టారు. సూర్యాపేట జిల్లా రామచంద్రపురంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు.

ఇన్నర్ రింగ్ రోడ్డు కేసుపై హైకోర్టులో విచారణ



విచారణను అక్టోబరు 10కి వాయిదా వేయాలని ఆదేశాలు

భూమిపుత్ర ,అమరావతి :

ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ సీఐడీ విచారణను అక్టోబరు 10కి వాయిదా వేయాలని ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో లోకేశ్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. సీఐడీ ఇచ్చిన 41ఏ నోటీసులో నిబంధనలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ లోకేశ్ లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. లోకేశ్ తరఫున పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. హెరిటేజ్ సంస్థలో లోకేశ్ షేర్ హోల్డర్ అని, ఆయనకు తీర్మానాలు ఇవ్వాలన్నా, బ్యాంకు ఖాతా పుస్తకాలు ఇవ్వాలన్నా కంపెనీ ప్రొసీజర్ ఉంటుందని కోర్టుకు వివరించారు. లోకేశ్‌ను ఇవి అడగడం సమంజసం కాదని ఆయన న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. తాము డాక్యుమెంట్లపై ఒత్తిడి చేయబోమని, బుధవారమే విచారణకు హాజరు కావాలని సీఐడీ తరఫు న్యాయవాదులు కోరారు. దీనిపై స్పందించిన పోసాని అంత తొందరేముందని ప్రశ్నించారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం అక్టోబరు 10న సీఐడీ విచారణకు లోకేశ్ హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. అమరావతి రింగ్‌రోడ్డు కేసులో బుధవారం విచారణకు రావాలని లోకేశ్‌కు సీఐడీ నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే.

రాష్ట్రంలో టెంపుల్ టూరిజానికి ప్రాచుర్యం

ప్రముఖ దేవాలయాల మాస పత్రికలు

హిందూ ధర్మ ప్రాచుర్యానికి ప్రాధాన్యం

ప్రముఖ దేవాలయాల్లో మాసోత్సవాలు, వారోత్సవాలు

దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

భూమిపుత్ర ,అమరావతి :



రాష్ట్రంలో టెంపుల్ టూరిజానికి విస్తృత ప్రాచుర్యాన్ని కల్పించేందుకై అన్ని ప్రముఖ దేవాలయాలు మాస పత్రికలను ప్రచురించేలా చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి మరియు దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. మంగళవారం సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో టెంపుల్ టూరిజానికి మంచి ప్రాచుర్యం ఉందని, అదే తరహాలో రాష్ట్రంలో కూడా టెంపుల్ టూరిజానికి మంచి ప్రాచుర్యం కల్పించేందుకు అన్ని రకాల చర్యలను తీసుకుంటామన్నారు. దేవాదాయ ధర్మాధాయ శాఖ పరంగా ఇప్పటికే ‘ఆరాధన‘ అనే మాస పత్రికను ప్రచురించడం జరుగుచున్నదని, ఈ మాస పత్రికకు 32 వేలకు పైగా చందాదారులు ఉన్నారన్నారు. ఈ మాస పత్రిక ప్రచురణకై రాష్ట్ర విడిపోక ముందు ఐదుగురు సభ్యులతో సంపాదక మండలి ఉండేదని, ఇప్పుడు ఈ సంపాదక మండలిని ఏడుగురు సభ్యులతో ఏర్పాటు చేసి, ఈ మాస పత్రికను మరింత అభివృద్ధి పర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని దేవాలయాల ప్రాశస్త్యాన్ని, విశేషములను, పలు దేవాలయాల్లో జరిగే విశేష కార్యక్రమాలతో పాటు ప్రముఖ ప్రవచన కర్తలైన శ్రీ చాగంటి కోటేశ్వరరావు, శ్రీ గరికపాటి నరసింహారావు, శ్రీ సామవేధం షణ్ముకు శర్మ తదితరులతో ధర్మసందేహాలకు సరైన సమాధానాలను ఈ పత్రికలో ప్రచురించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. విజయవాడలో ప్రముఖ దేవాలయమైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం వారు ‘కనక దుర్గ ప్రభ‘ అనే మాస పత్రికను, శ్రీశైల దేవస్థానం వారు ‘శ్రీశైల ప్రభ‘ అనే మాస పత్రికను ప్రచురించడం జరుగుచున్నదని, భక్తులకు అవసరమైన ఆధ్యాత్మిక సమాచారాన్ని మరింత విస్తృత స్థాయిలో ఆయా మాస పత్రికల్లో ప్రచురించేందుకు ఇప్పటికే ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. అదే విధంగా పలు ప్రముఖ దేవాలయాలైన అన్నవరం, సింహాచలం, శ్రీకాళహస్తి, కాణిపాకం తదితర దేవాలయాలు కూడా నూతనంగా మాస పత్రికలను ప్రచురించేందుకు ఆదేశాలను జారీ చేయడమైనదని, అందుకు అవసరమైన అన్ని పరిపాలనా అనుమతులను జారీచేయడమైందన్నారు. ఒక ప్రాంతంలోని దేవాలయాల్లోని విశేషాలను, 6 (ఎ) దేవాలయాల వివరాలను, ఆయా దేవాలయాల్లో జరిగే కార్యక్రమాలను, విశేషాలను మరొక ప్రాంత వాసులకు తెలియజేసే విధంగా ఈ మాస పత్రికలను ప్రచురిస్తామన్నారు. ఇందుకై రాష్ట్ర స్థాయిలో ఒక కేంద్రీకృత సలహా, సంపాదక మండలిని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సనాతన హిందూ ధర్మానికి ప్రాచుర్యం కల్పించేందుకై ప్రముఖ దేవాలయాల్లో మాసోత్సవాలు, 6(ఎ) దేవాలయాల్లో వారోత్సవాలు. ..

సనాతన హిందూ ధర్మం యొక్క ప్రాముఖ్యతను, ప్రాశస్త్యాన్ని నేటి తరానికి తెలియజేయాలనే లక్ష్యంతో మాసోత్సవాలను ఆగస్టు 6 న అన్నవరంలోను, 16వ తేదీన శ్రీకాళహస్తిలోను, సెప్టెంబరు 14 న కాణిపాకం శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో ప్రారంభించడం జరిగిందని, ఈ మాసోత్సవాలు ఇంకా విజయవంతంగా జరుగుచున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ దసరా పండుగ తదుపరి విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయంలోను, ద్వారకా తిరుమల, సింహాచలం, శ్రీశైలం, పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ దేవాలయాల్లోనూ ఈ మాసోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలోని 6(ఎ) దేవాలయాల్లో కూడా వారోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈ అక్టోబరు మాసంలో ప్రారంభించడం జరుగుతుందని, జిల్లాల విభజనకు ముందున్న పాత ఉమ్మడి జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉత్తరాంధ్ర జిల్లాల్లో తొలుత ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. అదే సమయంలో రాయలసీమ జిల్లాల్లో కూడా నిర్వహించనున్నామన్నారు.

పసుపు బోర్డు ఇవ్వగానే ఓటెయ్యొద్దు

అభివృద్ధి అంటేనే బిఆర్ఎస్..కెసిఆర్

అదో మతపిచ్చి పార్టీ..దాన్ని నమ్మొద్దు

ప్రజలకు మంత్రి కెటిఆర్ హెచ్చరిక

భూమిపుత్ర ,జగిత్యాల:



పసుపు బోర్డు ఇచ్చామని మాకు ఓటు వేయాలని బీజేపోళ్లు అంటున్నారని, పొరపాటున కూడా బీజేపీకి ఓటు వేయొద్దు అని మంత్రి కేటీఆర్ సూచించారు. అది దొంగ పార్టీ. మతపిచ్చి పార్టీ. హిందూ ముస్లిం పంచాయితీలు తప్పా.. ఇంకో పథకం, పనికొచ్చే పని చేయడం లేదు. ప్రజల కోసం, పేదల కోసం ఆలోచించడం లేదంటూ మండిపడ్డారు. మతం పేరు మీద చిచ్చుపెట్టడం.. నాలుగు ఓట్లు డబ్బాల వేసుకోవడం తప్ప మోదీ ఏం చేసిండు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిండు.. ఇప్పటి వరకు 9 ఏండ్లలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. 2 కోట్ల ఉద్యోగాలని ఊదరగొట్టి అధికారంలోకి వచ్చి యువతను మోసం చేశాడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీకి, బీఆర్ఎస్‌కు సంబంధం ఉందని ఇవాళ చాలా మంది అంటున్నారు.. ఇవాళ మోదీని కేసీఆర్ విమర్శించినంతా, బండకేసికొట్టినట్టుగా ఈ దేశంలో ఏ పార్టీ వ్యక్తి అయినా మాట్లాడిండా? ఒక్కసారి ఆలోచించండి అని కేటీఆర్ సూచించారు. మోదీ ఏం చేసిండని ఆయనతో అంటకాగేందుకు. 2014లో ఎన్నికల ముందు రోజు ఆయన ఏం చెప్పిండు. జన్‌ధన్ ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తానని చెప్పిండు.. ఎవరి ఖాతాలోనైనా పడ్డాయా? అని కేటీఆర్ ప్రశ్నించారు. అందుకే బీజేపీకి ఒక్క ఓటు కూడా పడకూడదు. గుండుసున్నా పడాలి. ఆ పార్టీకి సిగ్గుశరం ఉందా? మోదీ దేవుడని బండి సంజయ్ చెబుతుండు. సిలిండర్ ధర, పెట్రోల్, నిత్యావసరాలు పెంచినందుకా మోదీ దేవుడా? అని మంత్రి ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీలపై మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు. గాంధీని పూజిస్తావా..? గాడ్సేని పూజిస్తావా..? దమ్ముంటే నిజామాబాద్‌లో చెప్పాలని ప్రధాని మోదీకి మంత్రి కేటీఆర్ సవాల్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన సభలో మంత్రి కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. జాతిపిత మహాత్మాగాంధీని చంపిన మొట్టమొదటి టెర్రరిస్టు భారతదేశంలో నాథూరామ్ గాడ్సే అనే ఒక వెధవ అని కేటీఆర్ మండిపడ్డారు. వాడిని ఆరాధించే దిక్కుమాలిన పార్టీ ఇవాళ మన దేశానికి అవసరమా? అని అడుగుతున్నాను. ఇలాంటి దుర్మార్గులతో పొత్తు పెట్టుకునే ఖర్మ మాకు లేనే లేదు. ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వ్యక్తిని, ఓటుకు నోటు దొంగను ఇవాళ పార్టీ ప్రెసిడెంట్‌గా పెట్టుకున్న నక్కజిత్తుల కాంగ్రెసోళ్లు ఎన్ని మాటలు మాట్లాడినా నమ్మొద్దు. సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి.. పట్టణాన్ని, నియోజకవర్గాన్ని బాగు చేసుకుందాం. జగిత్యాలను రాష్ట్రంలోనే ఉన్నతంగా తీర్చిదిద్దుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

బీసీ కులగణన చేయండి-సీఎం కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి లేఖ

భూమిపుత్ర , హైదరాబాద్ :



తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో రోజురోజుకి రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి లేఖ రాశారు.రాష్ట్రంలో బీసీల కుల గణన చేపట్టాలని లేఖలో పేర్కొన్నారు. బీసీల కుల గణన చేపట్టాలని సుదీర్ఘ కాలంగా డిమాండ్ ఉందని.. ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ప్రకటించిందని తెలిపారు. అలాగే కుల గణన కోసం బీసీ సంఘాలు చేపట్టిన నిరసన, ఉద్యమాలకు కాంగ్రెస్ అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లును ఆమోదించిన సమయంలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా ఈ అంశాన్ని ప్రస్తావించారని గుర్తుచేశారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు చేసినా కూడా బిహార్ రాష్ట్రంలో జేడీయూ పార్టీ కుల జనగణనను విజయవంతంగా చేపట్టిందని.. అలాగే వాటి వివరాలు కూడా విడుదల చేసిందని అన్నారు. అలాగే బీసీ కులగణనతోనే బీసీ వర్గాలకు న్యాయం జరుగుంతుందని రేవంత్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. ఈ బీసీ కుల గణన జరిగినట్లైతే.. రాజ్యాంగం లోని ఆర్టికల్ 15,16 ప్రకారం విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు కల్పించినటువంటి రిజర్వేషన్ మరింత కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ జనగణన డిమాండ్ ను పట్టించుకోవడం లేదని.. బీసీనని చెప్పుకొని అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ కూడా బీసీల న్యాయమైన డిమాండ్?ను నేరవేర్చడం లేదని ఆరోపించారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా బీసీ సంక్షేమాన్ని గాలికొదిలేసిందని అన్నారు. బీసీలకు ఎంతో చేస్తున్నామని చెప్పుకోవడమే తప్ప చేసింది శూన్యమని.. బీసీ సంక్షేమం కోసం ప్రత్యేక పాలసీ తెస్తామన్నా మాట ఉత్త ముచ్చటగానే మిగిలిపోయిందంటూ పేర్కొన్నారు. తక్షణమే బీసీ కుల గణనతో పాటు సమగ్ర కుటుంబ సర్వే వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఇలా జరిగినప్పుడే సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో బీసీలకు న్యాయంగా దక్కాల్సిన వాటా దక్కుతుందంటూ లేఖలో రాసుకొచ్చారు రేవంత్ రెడ్డి .

బీఆర్ఎస్‌కే మరోసారి అవకాశం ఇవ్వండి

కేసీఆర్ ప్రభుత్వంపై ఓవైసీ ప్రశంసలు

భూమిపుత్ర , హైదరాబాద్



పాతబస్తీ.. ఒకప్పుడు ఈ పేరు వినడానికి.. ఇక్కడికి పోలీసులు రావడానికి భయపడేవారు. కానీ అలాంటి పాతబస్తీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలతో ఏకంగా ఐటీ టవర్స్ నిర్మించి.. అభివృద్ధికి బాట వేసింది. పాతబస్తీలోని సమస్యలకు పరిష్కారం దిశగా.. అక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. ఇటీవల జరిగిన ఐటీ టవర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ.. రాష్ట్ర ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మధ్యకాలంలో ఎంఐఎం నేతలు ప్రతీ కార్యక్రమంలోనూ సీఎం కేసీఆర్‌ను ఆకాశానికి ఎత్తుతున్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని ప్రస్తావిస్తూ మరోసారి బీఆర్ఎస్ పార్టీను గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నారు. అటు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సైతం ఎక్కడికి వెళ్లినా.. ముందుగా కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రశంసిస్తూనే సభను ప్రారంభిస్తున్నారు. రాష్ట్రాన్ని ఇంతగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఒక బ్లాక్ మెయిలర్ ఉన్నాడని, మరొకరు మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నారని, వారికి అవకాశం ఇస్తే రాష్ట్ర ప్రశాంతతకు భంగం కలుగుతుందని అసదుద్దీన్ ధ్వజమెత్తారు. ప్రజల కష్టాలు తీరుస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. పంపుసెట్ల వినియోగంలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో సీఎం కేసీఆర్ నిలబెట్టారని.. చేపలు, గొర్రెల పెంపకంలో రాష్ట్రం రెండో స్థానంలో ఉందని ఓవైసీ అన్నారు. మైనార్టీల కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని, మరోసారి కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు అసదుద్దీన్ ఓవైసీ. ముస్లింలకు మైనార్టీ స్కాలర్‌షిప్‌లు, శ్మశాన వాటికల కోసం 125 ఎకరాల ల్యాండ్లు, పాతబస్తీలో ఐటీ టవర్, మైనార్టీ లోన్లు ఇవన్నీ తెలంగాణ ముఖ్యమంత్రి మంచి మనసుకు నిదర్శనమని ఓవైసీ అన్నారు. ఒకప్పుడు పాతబస్తీ అంటేనే భయపడేవాళ్లు, ఇక్కడికి ఎవరూ వచ్చేవారు కూడా కాదు.. అలాంటి పాతబస్తీలో అభివృద్ధికి కేసీఆర్ ముందుకొచ్చారని చెప్పుకొచ్చారు. ఒక పార్టీలో బ్లాక్‌మెయిలర్‌కు అధికార పగ్గాలు ఇస్తే రాష్ట్రం నాశనం అవుతుందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలంటూ అసదుద్దీన్ హెచ్చరించారు. మరో పార్టీ నేత మతవిద్వేషాలను రెచ్చగొడుతుంటారని, వీరు అధికారంలోకి వస్తే తెలంగాణలో శాంతిభద్రతలు సర్వనాశనం అవుతాయని అసద్ అన్నారు. పాతబస్తీలో జరిగిన ఐటీ టవర్ శంకుస్థాపన కార్యక్రమంలో ఓవైసీ ఈ వ్యాఖ్యలు చేసి తెలంగాణ వ్యాప్తంగా పొలిటికల్ హీట్ పెంచుతూనే రెండు ప్రముఖ పార్టీల అగ్రనేతలకు చురకలు అంటించారు. ఈ వ్యాఖ్యలపై ఇతర పార్టీల నేతలు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

21న యూకెలో బతుకమ్మ వేడుకలు

పోస్టర్‌ను ఆవిష్కరించిన కవిత

భూమిపుత్ర , హైదరాబాద్ :



భారత్ జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 21న యూకేలో బతుకమ్మ వేడుకల ను నిర్వహించబోతున్నట్లు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఈమేరకు పోస్టర్‌ను మంగళవారం వేడుకల పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. గత అనేక సంవత్సరాలుగా భారత్ జాగృతి ఆధ్వర్యంలో వివిధ దేశాల్లో బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. అందులో భాగంగా ప్రతి ఏటా భారత్ జాగృతి యూకే విభాగం ఆ దేశంలో మెగా బతుకమ్మ పేరిట వేడుకలు నిర్వహిస్తున్నది. ఈ నెల 21న నిర్వహించబోయే వేడుకలకు పెద్ద ఎత్తున తెలంగాణ వారితోపాటు, ప్రవాసీ భారతీయులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. బతుకమ్మకు అంతర్జాతీయంగా గుర్తింపు తేవడంలో విదేశాల్లో ఉన్నటువంటి భారత్ జాగృతి కార్యకర్తలు విశేషంగా కృషి చేశారని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు పండగలకు వివిధ దేశాల్లో ప్రాచుర్యం కలగడం సంతోషంగా ఉందని తెలిపారు. బతుకమ్మ వేడుకలకు హాజరయ్యే మహిళలకు ఉచితంగా చేనేత చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించిన భారత జాగృతి యూకే విభాగాన్ని కల్వకుంట్ల కవిత అభినందించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జాగృతి యూకే అధ్యక్షుడు బల్మూరి సుమన్, టీ ఎస్ ఫుడ్స్ చైర్మన్ అండ్ భారత్ జాగృతి వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ సాగర, భారత్ జాగృతి జనరల్ సెక్రెటరీ నవీన్ ఆచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణకు బిఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష

పార్టీలో చేరిన వారికి

కండువాలు కప్పిన ఎమ్మెల్యే

భూమిపుత్ర , వరంగల్ :

సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీ రామరక్ష అని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మంగళవారం వరంగల్‌లోని 44వ డివిజన్‌లో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చెవ్వ శివరామకృష్ణతో పాటు దాదాపు 500మంది ఎమ్మెల్యే అరూరి రమేశ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేశ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. యువత స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్నారని పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఎదురులేదన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని ప్రశంసించారు. బీఆర్ఎస్ పార్టీలోనే కార్యకర్తలకు సరైన గుర్తింపు ఉంటుందని, పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ పంపిణీ

యువత క్రీడల్లో రాణించాలని

మంత్రి గౌడ్ పిలుపు

భూమిపుత్ర, మహబూబ్‌నగర్ :

యువకులు క్రీడల్లో రాణించాలని ఎక్సైజ్, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ పంపిణీకి సీఎస్ శాంతికుమారితో కలిసి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ శ్రీకారం చుట్టారు. ముందుగా క్రీడాకారులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 25 వేల గ్రామాల్లో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 వేల క్రీడా మైదానాలను పూర్తి చేశామని చెప్పారు. ఉదయం, సాయంత్రం మైదానాల్లో క్రీడలు ఆడాలన్నారు. క్రీడాకారుల కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నదన్నారు. దేశంలోనే అతి పెద్ద పార్కును మహబూబ్‌నగర్‌లో కేసీఆర్ ఎకో అర్బన్ పార్కు పేరిట ఏర్పాటు చేసుకున్నామన్నారు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతలతో తాగు, సాగునీటికి ఎలాంటి ఢోకా ఉండదని తెలిపారు. అనంతరం సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ క్రీడలకు సర్కారు సముచిత స్థానం కల్పిస్తున్నదన్నారు. పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కృషి అభినందనీయమన్నారు. రోడ్డుకిరువైపులా హరిత హారం ఫరిడవిల్లుతున్నదని ప్రశంసించారు. అనంతరం వాలీబాల్, కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాట్ చైర్మన్ ఆంజనేయగౌడ్, క్రీడా శాఖ డైరెక్టర్ కే.లక్ష్మి, కలెక్టర్ రవినాయక్, ఎస్పీ నరసింహ, ఎంపీపీ బాలరాజు, డీఆర్డీఏ పీడీ యాదయ్య, జెడ్పీటీసీ విజయనిర్మల, ఎంపీడీవో ధనుంజయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని నమ్మితే మోసపోతాం

కాంగ్రెస్ పార్టీని నమ్మితే మోసపోతాం

దేశంలో గజ్వేల్ ఆదర్శ నియోజకవర్గంగా నిలిచింది

మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్ని ముఖ్యమంత్రి నెరవేర్చారు

మంత్రి హరీష్‌రావు

భూమిపుత్ర ,గజ్వేల్ :

గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త తెలిపారు. పదివేలమందికి గృహ లక్ష్మీ ఇళ్లు మంజూరు చేశారు. అయితే మరో రెండు రోజుల్లోనే లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ కానున్నాయి. ఇదిలా ఉండగా.. గజ్వేల్ నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన వంద పడకల మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. అలాగే గజ్వేల్‌లో ఒక్కరోజులోనే 530 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం సంతోషంగా ఉందని హరీష్ రావు అన్నారు. 300 కోట్ల రూపాయలతో నిర్మించికున్న ఔటర్ రింగ్ రోడ్డుని.. అలాగే 150 కోట్ల రూపాయలతో గజ్వేల్ మున్సిపాలిటీలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ప్రారంభించున్నామని పేర్కొన్నారు. అయితే 36 కోట్ల రూపాయలతో నిర్మించుకున్న మాతా శిశు ఆసుపత్రి ద్వారా గర్భిణీలకు, చిన్నపిల్లలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచి ప్రాతినిధ్యం వహించాడు కాబట్టే అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వ్యాఖ్యానించారు. గతంలో గజ్వేల్ ప్రాంతంలో తమ కూతుర్లను నీళ్ల మోపిస్తారేమోనని తల్లిదండ్రులు భయపడేవారని.. కానీ ఈరోజు పొయ్యి దగ్గరకు మంచినీళ్లు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. అలాగే దేశంలో గజ్వేల్ ఆదర్శ నియోజకవర్గంగా నిలిచిందని.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి అధ్యయనం చేసే స్థాయికి గజ్వేల్ చేరిందని వ్యాఖ్యానించారు. అలాగే గత ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పన హామీలన్ని ముఖ్యమంత్రి నెరవేర్చారని పేర్కొన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీపై కూడా మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ అంటే ఒక నాటకం అని.. నాటకాలు ఆడే కాంగ్రెస్ పార్టీని నమ్మితే మోసపోతామని అన్నారు. పీసీసీ అంటే పేమెంట్ కలెక్షన్ సెంటర్ అంటూ ఎద్దేవా చేశారు. అలాగే కాంగ్రెస్ అంటే ఒక కమిషన్ అని.. టికెట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలంటే కూడా డబ్బులు వసూలు చేసే పరిస్థితి ఆ పార్టీలో ఉందంటూ విమర్శించారు. మరోవైపు సాగునీరు లేని గజ్వేల్ ప్రాంతానికి తాగునీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని మంత్రి హరీష్ రావు అన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి కృషి వల్లే గజ్వేల్ ప్రాంతానికి రైలు రావడం సాధ్యమైందని అన్నారు. తెలంగాణ సస్యశ్యామలంగా ఉండాలన్న, మరింత అభివృద్ధిలో దూసుకుపోవాలన్నా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మళ్లీ గెలిపించుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది చివర్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ 115 నియోజకవర్గాలకు తమ పార్టీ అభ్యర్థల జాబితాను ప్రకటించారు. మరోవైపు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కూడా త్వరలోనే తమ పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించునున్నాయి. అలాగే రాష్ట్రానికి మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం బృందం చేరుకుంది. మూడురోజుల పాటు వీరు రాష్ట్రంలో పర్యటించనున్నారు. అలాగే రాజకీయ నేతలతో కూడా సమావేశం కానున్నారు. ఇక ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో రాష్ట్ర రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి.

భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటన సోమవారం ప్రారంభమైంది. సోమవారం వైద్య శాస్త్రంలో ఇద్దరికి నోబెల్ పురస్కారాన్ని ప్రకటించారు. కొవిడ్ మహమ్మారిపై పోరు కోసం సమర్థ ఎంఆర్ఎన్ఏ టీకాల అభివృద్ధికి మార్గం సుగమం చేసిన శాస్త్రవేత్తలు కాటలిన్ కరికో, డ్రూ వెయిస్‌మన్‌లకు ఈ అవార్డు లభించింది. బుధవారం రసాయనశాస్త్రం, గురువారం రోజున సాహిత్యం విభాగాల్లో గ్రహీతల పేర్లను ప్రకటించనున్నారు. శుక్రవారం రోజున 2023 నోబెల్ శాంతి బహుమతి, అక్టోబర్ 9న అర్థశాస్త్రంలో నోబెల్ పురస్కార గ్రహీతల పేర్లను ప్రకటిస్తారు. ఈ పురస్కారాలను ఈ ఏడాది డిసెంబరు 10న గ్రహీతలకు అందజేయనున్నారు.

ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో కంపించిన భూమి

(మొదటిపేజీ తరువాయి)

భూకంపం తర్వాత మంగళవారం ఢిల్లీ , ఎన్‌సిఆర్ ప్రాంతంలో బలమైన ప్రకంపనలు సంభవించాయి. మధ్యాహ్నం 2.20 గంటలకు 4.2 తీవ్రతతో మొదటి భూకంపం సంభవించిన తరువాత, దేశంలో వేగంగా సంభవించిన రెండవ భూకంపం ఇది. భూకంప బలమైన ప్రకంపనలను అనుభవించారు, అయితే కార్యాలయాలలో కూడా ఫ్యాన్లు, లైట్లు వణుకుతున్నట్లు కనిపించాయి. నోయిడాలో 10 నుంచి 15 సెకన్ల పాటు నిరంతరంగా భూకంపం సంభవించింది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో, బరేలీలో కూడా భూకంపం సంభవించింది. నెదర్లాండ్స్‌కు చెందిన ఫ్రాంక్ హూగర్‌బీట్స్ అనే శాస్త్రవేత్త సోమవారం (అక్టోబర్ 2) పాకిస్థాన్‌లో భూకంపం సంభవించవచ్చని అంచనా వేసినప్పటికీ.. భారతదేశంలో ప్రకంపనలు రావడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ సంవత్సరం ప్రారంభంలో టర్కీ, సిరియాలో వచ్చిన భూ ప్రకంపనలను ఫ్రాంక్ హూగర్‌బీట్స్ ముందే అంచనా వేశారు. భూకంప కోణం నుండి చాలా సున్నితంగా ఉండే జోన్-5లో ఢిల్లీ పరిగణించబడుతుంది. భూకంపం రావడంతో ఇళ్ల నుంచి జనం భయంతో పరుగులు పెట్టారు. సౌత్ ఢిల్లీలోని ఓ కాలేజీకి చెందిన విద్యార్థి క్లాస్ బ్లాక్ బోర్డ్ పగిలిపోయిందని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఢిల్లీలో కూడా బలమైన భూకంపం వచ్చినట్లు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. మీరందరూ క్షేమంగా ఉన్నారని ఆశిస్తున్నాను.

తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటిపేజీ తరువాయి)

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తెలంగాణలో 20 క్రిటికల్ కేర్ బ్లాకులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్‌ను మోదీ జాతికి అంకితం చేశారు. మనోహరాబాద్-సిద్దిపేట రైల్వేలైన్, సిద్దిపేట-సికింద్రాబాద్ రైలును ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్‌టిపిసి ప్లాంట్ శంకుస్థాపన చేసింది, ప్రారంభించింది తానేనని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. బిజెపి ఇందూరు ప్రజాగర్జన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించారు. మహిళలు పెద్ద సంఖ్యలో రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని, కొన్ని రోజుల క్రితమే మహిళా రిజర్వేషన్ల బిల్లును ఆమోదించుకున్నామన్నారు. భవిష్యత్‌లో మరింత మహిళా శక్తిని మనం చూడనున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో అత్యాధునిక సూపర్ పవర్ థర్మల్ విద్యుత్ కేంద్రం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఎన్‌టిపిసితో తెలంగాణలో నాలుగు వేల మెగావాట్లు విద్యుత్ అందుబాటులోకి వస్తుందని మోడీ వెల్లడించారు. ఎన్‌టిపిసి సూపర్ పవర్ ప్లాంటుతో తెలంగాణలో ఎంతో మార్పు రానుందని వివరించారు. పెద్దపల్లి ఎన్‌టిపిసి విద్యుత్ ప్లాంట్‌ను శరవేగంగా నిర్మించుకున్నామని, ఎన్‌టిపిసి ఎ÷-లాంట్ నుంచి తయారయ్యే విద్యుత్‌లో ఎక్కువ భాగం తెలంగాణకే కేటాయిస్తామని మోడీ హామీ ఇచ్చారు. బిజెపి నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్, అర్వింద్ తదితరులు పాల్గొన్నారు.

భారత్- కెనడాల మధ్య వివాదంపై భారత్ కఠిన నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. కెనడాలో సిక్కు వేర్పాటువాద గ్రూపుల ఉనికి భారత్‌ను నిరాశపరిచిందని ఆయన అన్నారు. అదే సమయంలో, కొన్ని రోజుల క్రితం, విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో తన భేటీలో ఈ అంశాన్ని లేవనెత్తారు. ఘటన వెనుక బాధ్యులు బాధ్యత వహించాలని బ్లింకెన్ అన్నారు. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వాదనకు మద్దతుగా కెనడా ఇంకా ఎటువంటి బహిరంగ సాక్ష్యాలను అందించకపోవడం గమనార్హం.

పీరియాడిక్, టర్మ్ విధానములో 8వ తరగతి, 9వ తరగతి పరీక్షలు

ఏపీలో పరీక్షల విధానంలో మార్పులు

భూమిపుత్ర ,అమరావతి:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల పరీక్షల విధానం లో మార్పులు చేర్పులు చేసింది. ఇప్పటి వరకు పరీక్షలు ఫార్మేటివ్, సమ్మేటివ్ విధానంలో జరిగేవి. కానీ ఇక నుంచి కొత్త విధానంలో పరీక్షలు జరగనున్నాయి. వివరాలలోకి వెళ్తే.. ఇకపై 8వ తరగతి, 9వ తరగతి పరీక్షలు పీరియాడిక్, టర్మ్ విధానములో నిర్వహిణచనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ విధానము కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీబీఎస్ఈ గుర్తింపు ఉన్న 1000 ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే అవలంభించనున్నారు. 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు పీరియాడిక్ రాత పరీక్ష (పీడబ్ల్యూటీ)-2 నిర్వహించనున్నారు. నాలుగు పీడబ్ల్యూటీలు పరీక్షలు రెండు టర్మ్ పరీక్షలు ఉంటాయి. నవంబరులో టర్మ్-1 పరీక్షలను నిర్వహించగా టర్మ్-2 పరీక్షలను మార్చిలో నిర్వహిస్తారు. టర్మ్ పరీక్షలో 80 మార్కులకు రాత పరీక్ష, 20 మార్కులకు అంతర్గత పరీక్షలుంటాయి. పీడబ్ల్యూటీలో 40 మార్కులకు రాత పరీక్ష, 10 మార్కులకు అంతర్గత పరీక్షలుంటాయి. కాగా విద్యార్థులు ప్రతి సబ్జెక్టులోనూ 33 శాతం మార్కులు కచ్చితంగా సాధించాల్సి ఉంటుంది. కాగా 10వ తరగతిలో 5 సబ్జెక్టులు మాత్రమే ఉంటాయి. 3%తీం% లాంగ్వేజ్ హిందీ ఉండదు. ఇంగ్లిష్ 1 లాంగ్వేజ్ కాగా సెకండ్ లాంగ్వేజ్‌గా తెలుగు ఉంటుంది. 6వ సబ్జెక్టుగా స్కిల్ సబ్జెక్టును అమలు చేయనుండగా 50 మార్కులు థియరీ.. 50 మార్కులు ప్రాక్టికల్స్ ఉంటాయి. విద్యార్థులు ఈ మార్పులు గమనించుకోవాలి.

ఫైబర్ గ్రిడ్ కేసులో లోకేశ్‌కు ఊరట

భూమిపుత్ర ,అమరావతి:

ఫైబర్ గ్రిడ్ కేసులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ఊరట లభించింది. గ్రిడ్ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని లోకేష్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. లోకేష్ లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ పూర్తి అయ్యింది. లోకేష్‌ను అరెస్ట్ చేస్తారనే ఆందోళన తమకుందని లోకేష్ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. అయితే లోకేష్‌ను ఇంతవరకూ ఫైబర్ గ్రిడ్ కేసులో నిందితుడిగా చేర్చలేదని ప్రభుత్వ న్యాయవాది స్పష్టం చేశారు. ఒకవేళ చేరిస్తే ఆయనకు సీఆర్‌పీసీలోని 41 ఏ కింద నోటీసులు ఇస్తామని ప్రభుత్వం తరపు న్యాయవాది చెప్పారు. 41 ఏ నిబంధనలు పాటించకపోతే కోర్టుకు విన్నవిస్తామని లోకేష్ తరపు న్యాయవాది చెప్పారు. దీంతో పాటు ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో సీఐడీ ఇచ్చిన 41ఏ నోటీసులోని నిబంధనలను హైకోర్టులో లోకేష్ సవాల్ చేశారు. లోకేష్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ జరిగింది. విచారణలో భాగంగా ఈనెల 10న లోకేష్‌ను విచారించాలని సీఐడీని కోర్టు ఆదేశించింది.

చంద్రబాబు క్వాష్ పిటిషన్ విచారణ 9కి వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

చట్టంలోని సెక్షన్ 17ఏ కింద గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా చంద్రబాబుపై కేసు నమోదు చేశారని లాయర్ హరీశ్ సాల్వే వాదనలు వినిపించారు. రాజకీయ ప్రతీకారానికి వ్యతిరేకంగా సెక్షన్ 17ఏ తీసుకొచ్చారని.. ఈ కేసులో ఆ సెక్షన్ వర్తిస్తుందా? లేదా? అన్నదే ప్రధానమని అన్నారు. ఆరోపణలు ఎప్పుడు వచ్చాయనేది కాదని.. కేసు నమోదు, విచారణ ఎప్పుడు అనేది చర్చించాలని హరీశ్ సాల్వే వాదించారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను త్రిసభ్య ధర్మాసనం సోమవారానికి 9వతేదీకి వాయిదా వేయడంతో వాదనలు కొనసాగించాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు న్యాయమూర్తులను కోరారు. ప్రస్తుతం చంద్రబాబు జైలులో ఉన్నారని, పరిస్థితిని అర్థం చేసుకోవాలని న్యాయమూర్తుల ముందు ప్రస్తావించారు. పబ్లిక్ సర్వెంట్స్ ఏదైనా కేసులో ఇరుక్కున్నప్పుడు పోలీసులు తామంతతాముగా వారిని విచారణ లేదా దర్యాప్తు చేయకుండా ఉండేందుకు సెక్షన్ 17ఏ వీలు కల్పిస్తుంది. ఆయన పై అథారిటీ నుంచి అనుమతి తీసుకున్న తర్వాతే ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రజా సేవకుడ్ని అరెస్టు లేదా విచారణ చేసే వీలు ఉంటుంది. అధికారంతో రాజకీయ ప్రతీకారం తీర్చుకొనే అవకాశం లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ సెక్షన్ 17ఏ ను తీసుకొచ్చారు. చంద్రబాబు తరఫున అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపిస్తూ.. కేబినెట్ నిర్ణయాలంటే అధికార నిర్వహణలో భాగమని అన్నారు. అధికార నిర్వహణలో తీసుకున్న నిర్ణయాలకు రాజకీయ ప్రతీకార చర్యల నుంచి సెక్షన్ 17ఏ అనేది రక్షణ కల్పిస్తుందని అన్నారు. యశ్వంత్ సిన్హా కేసులో కోర్టు తీర్పు ఈ కేసుకు కచ్చితంగా వర్తించి తీరుతుందని వాదించారు. 'ట్రాప్ కేసు తప్ప మిగిలిన 6 రకాల ఆరోపణలకు 17ఏ వర్తిస్తుంది. 2015 నుంచి 2019 వరకూ జరిగిన పరిణామాలపై ఆరోపణలు ఉన్నాయి. 17ఏ చట్ట సవరణ తర్వాత మరో ఏడాది కాల వ్యవధిని ఈ కేసులో చేర్చారు. 2018లో చట్ట సవరణ జరిగితే 2019లో జరిగిన నిర్ణయాలను కేసు పరిధిలోకి తీసుకురాలేరని వాదించారు. ఏపీ సీఐడీ తరపున ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. 2018జులైలో చట్ట సవరణ వచ్చింది. 2021లో ఎఫ్ఐఆర్ నమోదైంది. 2017లోనే కేసు మూలాలు ఉన్నందున.. ఈ కేసులో సెక్షన్ 17ఏ వర్తించదని ముకుల్ రోహత్గీ వాదించారు. అయితే, ముందే విచారణ జరిగిందనడానికి ఆధారాలు, పత్రాలు ఏమైనా ఉన్నాయా? అని జస్టిస్ బోస్ ప్రశ్నించారు. 10 శాతం ప్రభుత్వ సంస్థ, 90 శాతం ప్రైవేటు సంస్థ పేరుతో వందల కోట్లు దుర్వినియోగం జరిగిందని ముకుల్ రోహత్గీ వాదించారు. కేసు మెరిట్స్ పై చర్చ జరగట్లేదు.. కేసు వివరాల్లోకి వెళ్లవద్దని రోహత్గీ జస్టిస్ బోస్‌కు సూచించారు. కేసు వివరాలకు వెళ్లకుండానే హైకోర్టు క్వాష్ పిటిషన్ ను తిరస్కరించిందని రోహత్గీ అన్నారు. ఈ కేసులో పిటిషనర్ కౌంటర్ కూడా వేయలేదని అన్నారు. అయితే, కోర్టుకు అన్ని ఆధారాలు సమర్పించామని సిద్ధార్థ లుత్రా చెప్పారు. ధర్మాసనం అడిగిన డాక్యుమెంట్లు సమర్పించేందుకు సమయం కావాలని రోహత్గీ కోరగా, కేసు వివరాలతో మొత్తం తాము సిద్ధంగా ఉన్నామని సిద్దార్థ లుథ్రా చెప్పారు.

ఓటుకు నోటు కేసులో రేవంత్‌కు చుక్కెదురు

(మొదటిపేజీ తరువాయి)

సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఓటుకు నోటు కేసు అవినీతి నిరోధక చట్టం పరిధిలోకి రాదని, ఏసీబీ పరిధిలోకి రాదంటూ రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఇరు వర్గాల వాదనలు వినింది. ఈ కేసులో ప్రాథమిక సాక్ష్యాలు ఉన్నాయని, అన్నీ విషయాలు ట్రయల్ కోర్టుకు ఇచ్చామని తెలంగాణ ప్రభుత్వం తరపు లాయర్లు వాదించారు. ఈ కేసు ఏసీబీ పరిధిలోకి రాదని, కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డి తరపు న్యాయవాదులు వాదించారు. ఇరు వర్గాల వాదనల అనంతరం రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు సుప్రీంకోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది. దీంతో ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి షాక్ తగిలినట్లు అయింది.టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిఓటుకు నోటు కేసు మళ్లీ హైకోర్టుకు వచ్చి చేరింది. ఓటుకు నోటు వ్యవహారంలో ఐదుగురు సాక్షులను ఒకే సారి క్రాస్ ఎగ్జామిన్ చేయడానికి అవకాశం కల్పించాలని రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణను ముగించింది. హైకోర్టు నిర్ణయం తీసుకోవాలని ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చినందున ఇకపై ఈ కేసు విచారణ సుప్రీంకోర్టులో అవసరం లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. పిటిషన్‌పై తదుపరి నిర్ణయం హైకోర్టు పరిధిలో ఉంది కాబట్టి... విచారణను ముగిస్తున్నట్లు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి ధర్మాసనం ప్రకటించింది. దీంతో రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసు విచారణ హైకోర్టులో జరుగనుంది. కాగా.. ఓటుకు నోటు వ్యవహారంలో ఉన్న సాక్షులను విడి విడిగా క్రాస్ ఎగ్జామిన్ చేయాలని ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అందరినీ ఒకేసారి కలిపి క్రాస్ ఎగ్జామిన్ చేయాలన్న రేవంత్ రెడ్డి విజ్ఞప్తిని ప్రత్యేక కోర్టు తిరస్కరించిన విషయం విషయం తెలిసిందే. ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రేవంత్ హైకోర్టులో సవాలు చేయగా.. స్థానిక కోర్టు నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించింది. దీంతో హైకోర్టు ఉత్తర్వులపై రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సాక్షులను ప్రశ్నించే విషయంలో రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటషన్‌పై 2021 మే నెలలో సుప్రీం కోర్టు విచారణ జరిపింది. రేవంత్ రెడ్డి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌పై ఐదు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని 2021 మే 28నజస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌ల ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ట్రయల్ కోర్టులో సాక్షుల క్రాస్ ఎగ్జామినేష్ జరగకూడదని ఉత్తర్వుల్లో పేర్కొంది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం వెలువరించలేదు. అదే విషయాన్ని ఈరోజు విచారణ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి ధర్మాసనానికి రేవంత్ రెడ్డి తరపు న్యాయవాదులు తెలిపారు. గతంలో ఓటుకు నోటు కేసుకు సంబంధించి హైకోర్టును రేవంత్ ఆశ్రయించారు. అసలు ఈ కేసు ఏసీబీ పరిధిలోకి రాదంటూ పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే రేవంత్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును రేవంత్ రెడ్డి ఆశ్రయించారు. దీంతో ఈ కేసులో రేవంత్ తదుపరి కార్యాచరణ ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లో ఓటుకు నోటు కేసు ఎంత పెద్ద సంచలనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. ఏకంగా అప్పటి ఏపీ సీఎంగా ఉన్న చంద్రబాబు ఈ కేసులో చిక్కుకోవడంతో తెలుగునాట కలకలం రేపింది. రేవంత్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్సీ స్టీఫెన్‌సన్‌తో చంద్రబాబు ఫోన్ కాల్ మాట్లాడిన ఆడియో ప్రకంపనలు సృష్టించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ గెలుపొందేందుకు స్టీఫెన్‌సన్‌కు డబ్బులు ఆఫర్ చేయగా.. ఆయన ఇంట్లో రేవంత్ రెడ్డి డబ్బుల బ్యాగ్‌తో అడ్డంగా ఏసీబీకి బుక్ అయ్యారు. ఈ కేసులో రేవంత్ రెడ్డి కొద్ది నెలల పాటు జైల్లో ఉండి, ఆ తర్వాత బెయిల్‌పై బయటకొచ్చారు. ఈ కేసులో చంద్రబాబును కూడా ముద్దాయిగా చేర్చాలని మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఎప్పటినుంచో న్యాయపోరాటం చేస్తున్నారు. 2017లో ఓటుకు నోటు కేసుకు సంబంధించి సుప్రీంలో ఆళ్ల రామకృష్ణారెడ్డి రెండు పిటిషన్లు వేశారు. ఈ కేసులో చంద్రబాబును కూడా ముద్దుగా చేర్చాలని కోరుతూ ఒక పిటిషన్ వేయగా.. సీబీఐ దర్యాప్తుకు ఆదేశాలు ఇవ్వాలని మరో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లపై అక్టోబర్ 4న విచారణ జరగనుంది. ఐటెం నెంబర్ 42గా లిస్ట్ అవ్వగా.. జస్టిస్ సంజయ్ కుమార్, ఎంఎం సుందరేశ్ ధర్మాసనం దీనిపై విచారణ చేపట్టనుంది. తెలంగాణలో ఇప్పటికే ఎన్నికల వేడి మొదలవ్వగా.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు రేవంత్ ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే గత ఎన్నికల్లో ఏపీలో టీడీపీ ఓటమి పాలవ్వగా.. ఈ సారి ఎలాగైనా గెలుపేందుకు చంద్రబాబు ఇప్పటినుంచే వ్యూహాలు రచిస్తున్నారు. ఇలాంటి తరుణంలో ఓటుకు నోటు కేసు మరోసారి తెరపైకి రావడం కీలకంగా మారింది.

నాందేడ్ సర్కార్ దవాఖానాలో మృత్యు హేల



భూమిపుత్ర , నాందేడ్:

మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక్క రోజు వ్యవధిలో 24 మంది దుర్మరణం చెందారు. మృతుల్లో 12 మంది నవజాత శిశువులు ఉన్నారు. మందుల కొరత కారణంగానే మరణాలు సంభవించాయని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రాణాలు కోల్పోయిన నవజాత శిశువుల్లో ఆరుగురు ఆడపిల్లలు, ఆరుగురు మగ పిల్లలు ఉన్నారు. అయితే, నవజాత శిశువులు కాకుండా మరణించిన మరో 12 మంది పాముకాటుతో పాటు వివిధ వ్యాధుల కారణంగా ప్రాణాలు కోల్పోయారని ఆసుపత్రి వైద్యులు పేర్కొన్నారు. ఆసుపత్రి 'తృతీయ స్థాయి సంరక్షణ కేంద్రం' మాత్రమేనన్నారు. 70-80 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఏకైక ఆరోగ్య కేంద్రం ఇదే కావడంతో రోగులు ఎక్కువగా వస్తున్నారన్నారు. ఆసుపత్రిలో చేరే ఆరోగుల సంఖ్య ఇన్‌స్టిట్యూట్ బ్జడెట్‌ను మించిపోతుందని, ఈ క్రమంలో మందుల కొరత ఏర్పడుతుందన్నారు. హాఫ్‌కిన్ అనే సంస్థ మందులు కొనుగోలు చేయాల్సి ఉందని, నిధుల సర్దుబాటు కాకపోవడంతో జరగలేదన్నారు. స్థానిక దుకాణాల్లో కొనుగోలు చేసిన తర్వాత రోగులకు మందులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఆసుపత్రులో మరణాలపై ఎన్‌సీపీ ప్రతినిధి వికాస్ లవాండే ప్రభుత్వంపై మండిపడ్డారు. వైద్య సేవలపై పట్టించుకోండా ఇతర కార్యక్రమాలు చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది సైతం బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మరణాలు ప్రభుత్వ హత్యలేనన్నారు. ప్రభుత్వం ఇన్‌ఫ్లుయెన్సర్ ఈవెంటులు, విదేశీ పర్యటనలపై బిజీగా ఉన్నారని, రాష్ట్రానికి సేవ చేయడం మరిచారన్నారు. ఘటనపై విచారణ జరిపించాలని ఎంపీ సుప్రియా సూలే డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలన్నారు.


కొడుకు ప్రాణాలు తీసిన తల్లి ఫోను మోజు!

భూమిపుత్ర , టెక్సాస్ సిటీ:

అమెరికాలోని టెక్సాస్‌లో గల ఒక వాటర్‌పార్క్‌లో మూడేళ్ల బాలుడు మునిగి మృతి చెందాడు. ఆ బాలుని తల్లి గంటల తరబడి ఫోన్‌లో మునిగిపోయి ఉండటమే ఈ ఘటనకు కారణమని టెక్సాస్ పోలీసులు పేర్కొన్నారు. దిన్యూయార్క్ పోస్ట్‌తో ఆమె తరపు న్యాయవాది మాట్లాడుతూ లైఫ్‌గార్డులు శ్రద్ధ వహించకపోవడమే దీనికి కారణమని గతంలో ఆరోపించారు. ఎల్ పాసోలోని క్యాంప్ కోహెన్ వాటర్ పార్కులో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుని తల్లి జెస్సికా వీవర్ (35) నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమనే ఆరోపణలు వినిపించాయి. కాగా ఆమె తన ఏకైక సంతానం ఆంథోనీ లియో మాలావే మృతికి అక్కడి లైఫ్‌గార్డుల నిర్లక్ష్యమే కారణమంటూ కోర్టును ఆశ్రయించారు. ఎల్ పాసో టైమ్స్ తెలిపిన వివరాల ప్రకారం గతమే నెలలో కోహెన్ వాటర్ పార్కులో బాలుడు మృతి చెందడానికి ఆ బాలుని తల్లే కారణమని పలువురు ప్రత్యక్ష సాక్షులు విచారణలో వెల్లడించారు. ఈ కేసులో ఆమెను గత ఆగష్టు 30న ఇండియానాలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోర్టులో విచారణ అనంతరం ఆమె దోషిగా తేలడంతో సెప్టెంబరు 22న ఆమెను ఎల్ పాసో కౌంటీ జైలుకు తరలించారు. అయితే ఆ తరువాత ఆమెను లక్ష డాలర్ల ష్యూరిటీ బాండ్‌పై విడుదల చేసినట్లు ఆ వార్తా సంస్థ తెలిపింది. సంఘటన జరిగిన సమయంలో పార్క్‌లో విధులు నిర్వహిస్తున్న 18 మంది లైఫ్‌గార్డ్‌లలో ఒకరు, కొలనులోని నాలుగు అడుగుల లోతులో మునిగిన మూడు సంవత్సరాల చిన్నారిని బయటకు తీశారు. స్విమ్మింగ్ సమయంలో ఉపయోగించే రక్షణ పరికరాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఆ బాలుడు లైఫ్ వెస్ట్ ధరించలేదు. క్యాంప్ కోహెన్ వద్ద ఏర్పాటు చేసిన బోర్డులలో ఆరేళ్లలోపు పిల్లలు ఈత కొట్టే సందర్భంలో వారి తల్లిదండ్రులు వారిని పర్యవేక్షించాలని రాసివుంది. కాగా ప్రత్యక్ష సాక్షి అయిన ఒక మహిళ ఆ బాలుని తల్లి వీవర్ ఘటన జరిగిన సమయంలో గంటల తరబడి ఫోనులో మునిగిపోయి ఉందని తెలిపారు. పైగా పిల్లాడిని పట్టించుకోకుండా, అక్కడి దృశ్యాలకు ఫోటో తీయడంలో మునిగిపోయిందని తెలిపారు.

సురభిచిత్ర

అభిమానులను ఖుషీ చేశాడు



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ టైగర్ ఫ్రాంఛైజీలో నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ట్రెండ్ సెట్ చేశాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇదే జోనర్‌లో వస్తున్న తాజా చిత్రం 'టైగర్ 3'. మనీశ్ శర్మ దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ భామ కత్రినాకైఫ్ హీరోయిన్‌గా నటిస్తోంది. షారుఖ్ ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా విడుదల చేస్తున్నట్టు ఇప్పటివరకున్న అప్‌డేట్. అయితే మేకర్స్ విడుదల తేదీ ఎప్పుడనేది మాత్రం సస్పెన్స్‌లో పెడుతూ వస్తున్నారు. కాగా 'టైగర్ 3' విడుదల తేదీపై త్వరలోనే క్లారిటీ ఇవ్వబోతున్నారు.. వెయిట్ చేయండి.. అని ట్రేడ్ ఎనలిస్ట్ తరణ్ ఆదర్శ్ ట్వీట్ చేశారు. పులి గాయపడింది.. అని ట్వీట్‌తో కొన్ని రోజుల క్రితం 'టైగర్ 3' అప్‌డేట్ అందించి అభిమానులను ఖుషీ చేశాడు సల్లూభాయ్. దేశభక్తి ప్రధాన ఇతివృత్తంతో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను హిందీతోపాటు తెలుగు, తమిళ భాషల్లో కూడా విడుదల చేసేందుకు యశ్ రాజ్ ఫిలిం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ విలన్‌గా నటిస్తుండగా.. అశుతోష్ రాణా, అనుప్రియా గోయెంకా, రిద్ధి డోగ్రా, అంగద్ బేడి కీలక పాత్రలు పోషిస్తున్నారు. అలనాటి అందాల తార రేవతి చాలా కాలం తర్వాత మరోసారి స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌తో కలిసి సిల్వర్ స్క్రీన్ షేర్ చేసుకోబోతుంది. టైగర్ ఫ్రాంఛైజీలో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై తర్వాత వస్తున్న సినిమా కావడంతో 'టైగర్ 3'పై అంచనాలు భారీగా ఉన్నాయి.

స్కిన్‌కేర్ బ్రాండ్ ప్రారంభించిన నయనతార



'దీపం ఉండగానే ఇళ్లు చక్కదిద్దుకోవాలనే' సామెత ఉందనే విషయం తెలిసిందే. అయితే ఈ సామెత వాళ్లకు సరిగ్గా సరిపోతుంది. మరీ ముఖ్యంగా హీరోయిన్లకు ఈ సామెత్ పర్‌ఫెక్ట్ సూట్ అవుతుంది. అవకాశాలు, పాపులారిటీ ఉన్నప్పుడే నాలుగు రాళ్లు వెనకేసుకోవాలని చూస్తుంటారు. అందుకోసమే లతో షాప్ ఓపెనింగ్స్, యాడ్స్‌లో నటించడం లాంటివి చేస్తుంటారు. అయితే ఈ మధ్య కాలంలో వ్యాపార రంగంలోకి అడుగుపెడుతోన్న వారి సంఖ్య కూడా రోజురోజుకీ పెరిగిపోతోంది. ఒకప్పుడు కేవలం హీరోలకే పరిమితమైన ఈ ట్రెండ్‌ను ఇప్పుడు హీరోయిన్లు సైతం ఫాలో అవుతున్నారు. బాలీవుడ్ నుంచి మొదలు సౌత్ నటీమణుల వరకు సొంతంగా వ్యాపార రంగంలోకి అడుగుపెడుతున్నారు. వ్యాపారంలో తమదైన ముద్ర వేసుకుంటూ దూసుకుపోతున్నారు. ఇలాంటి నటీమణుల జాబితాలో అందాల తార నయనతార మొదటి వరుసలో ఉంటారు. ఇప్పటికే ఎన్నో రకాల బ్రాండ్స్‌ను లాంచ్ చేసిన నయన తార తాజా మరో కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టిది. నటి నయనతార ఇటీవల తల సొంత స్కిన్‌కేర్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. 9 స్కిన్ పేరుతో మొదలు పెట్టిన ఈ వ్యాపారానికి సంబంధించిన వివరాలను గత వారం సోషల్ మీడియా వేదికగా తన అభిమానులతో పంచుకుంది. సెప్టెంబర్ 29న నయనతార 9స్కిన్ పేరుతో స్కిన్ కేర్ బ్రాండ్‌ను ప్రారంభించింది. అయితే ఇప్పుడిదే నయనకు తలనొప్పిగా మారింది. ఈ బ్రాండ్‌కు సంబంధించి సోషల్ మీడియాలో ఆమెకు తీవ్ర నెగిటివిటీ ఎదుర్కోవాల్సి వచ్చింది. కొంతమంది నెటిజన్లు నయనతారను ట్రోల్ చేస్తున్నారు. 9స్కిన్ ప్రమోషన్స్‌లో భాగంగా నయనతార ఫొటో షూట్ ఇప్పుడు వివాదానికి కారణంగా మారింది. స్కిన్ కేర్ బ్రాండ్‌ను ప్రమోట్ చేసే సమయంలో అంత మేకప్ వేసుకోవడం అవసరమా.? అంటూ కొందరు నెటిజన్లు కామెంట్స్ చేశారు. నయనతార బ్రాండ్ కంటే తనను తాను ఎక్కువగా ప్రమోట్ చేసుకునేలా ఫొటో ఉందంటూ మరో యూజర్ స్పందించారు. ఇక మరో యూజర్ స్పందిస్తూ మీరు మేకప్ వేసుకోకుండా బ్రాండ్‌ను ప్రచారం చేయలేరా.? అని ప్రశ్నించాడు. నయనతార ప్రారంభిచిన ఈ స్కిన్‌కేర్ బ్రాండ్ నుంచి ప్రస్తుతం కేవలం 5 ఉత్పత్తులు మాత్రమే ప్రారంభించారు. వీటి ధర రూ. 1000 నుంచి రూ. 1500 వరకు ఉన్నాయి. దీనిపై కూడా నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. ఇదిలా ఉంటే నయనతార తన సొంత బ్రాండ్‌ను ప్రారంభించడం ఇదేతొలిసారి కాదు, గతంలోనూ బ్యూటీ ప్రొడక్ట్ ద్వారా బిజినెస్ రంగంలోకి అడుగుపెట్టింది నయన. ది లిప్‌బామ్ కంపెనీ అనే పేరుతో తన సొంత కంపెనీని ప్రారంభించింది. ఏది ఏమైనా నయనతార కొత్త బ్రాండ్ లాంచింగ్ ఈ బ్యూటీకి అనుకోని తలనొప్పి తెచ్చి పెట్టిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదిలా ఉంటే నయనతార కెరీర్ విషయానికొస్తే ఈ బ్యూటీ ప్రస్తుతం ఇరైవన్ అనే తమిళ చిత్రంలో

పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ కాబోతోంది



స్టువర్టుపురం గజదొంగగా తెలుగు రాష్ట్రాలను ముప్పు తిప్పలు పెట్టిన వారిలో టైగర్ నాగేశ్వరరావు కూడా ఒకరు. ఈయన పేరు ఇప్పటికీ అక్కడక్కడ వినిపిస్తూ ఉంటుంది.

ఇప్పుడు అదే పేరుతో హీరో రవితేజ ప్రేక్షకుల ముందుకు త్వరలోనే రాబోతున్నారు. డైరెక్టర్ వంశీ కృష్ణ చాలా కష్టపడి స్క్రిప్ట్ వర్క్ చేసి మరి ఈ సినిమాను తెరకెక్కించినట్లుగా తెలుస్తోంది. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి విడుదలైన పలు రకాల పోస్టర్స్ టీజర్ ప్రేక్షకులను బాగా ఆసక్తిని పెంచేసాయి.. ఈ రోజున ఈ సినిమా ట్రైలర్ కొన్ని గంటల ముందు విడుదల కావడం జరిగింది. రవితేజ కెరియర్ లోనే అత్యధిక భారీ అంచనాల మధ్య పాన్ ఇండియా స్థాయికి తగ్గట్టుగా ఈ సినిమా రిలీజ్ కాబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ పైన నిర్మిస్తూ ఉన్నారు. ఈ రోజున ముంబైలో జరిగిన ఒక ఈవెంట్లో ఈ సినిమా ట్రైలర్ ని రిలీజ్ చేశారు .ఇప్పటికే ఈ సినిమా పైన పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతోంది. కొన్ని దశాబ్దాల క్రితమే స్టువర్టపురం అనే దొంగలు ఎక్కువగా ఉన్నట్లు వార్తలు వినిపించేవి అక్కడ ఎలాంటి లూటీ చేయాలన్న ముందు ఏరియాలలో వేలం పాట పడేవిధంగా ఈ సినిమా ట్రైలర్లు చూపించారు ఆ విధంగా దొంగలలో అతి భయంకరంగా పేరు సంపాదించుకున్న టైగర్ నాగేశ్వరరావు కథాంశంతో ఈ సినిమాని తెరకెక్కించినట్లుగా తెలుస్తోంది. ఇక ఈ సినిమాలో నాగేశ్వరరావు చుట్టూ కుట్రలో కారణంగా జైలుకు వెళ్లడం ఆ తర్వాత తప్పించుకొని రావడం ఇలాంటి అంశాలు ఈ ట్రైలర్లు చూపించారు. చివరికి అతని కనెక్షన్ సీఎం పీఎం లెవెల్స్ లో ఉన్నట్టుగా ఈ ట్రైలర్లో చూపించారు. మరి ఈ కథ ఏ మేరకు అభిమానులను ఆకట్టుకుంటుందో చూడాలి మరి టైగర్ నాగేశ్వరరావు జీవిత కథ ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కించిన డైరెక్టర్ వంశి సక్సెస్ అవుతారేమో చూడాలి ఇందులో రేణు దేశాయ్ స్పెషల్ పాత్రలు నటించింది అలాగే అనుపమ్ ఖేర్ కూడా నటించారు. అక్టోబర్ 20 తేదీన పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ కాబోతోంది.

భూమిపుత్ర మైదానం

ఆసియా క్రీడల్లో పతకాల జోరు



ఆసియా క్రీడల్లో భారత్ పతకాల పంట పండిస్తోంది. ఇప్పటి వరకు ఇండియా 60 పతకాలు సాధించింది. అందులో 13 బంగారు పతకాలతో పాటు 24 రజత పతకాలు, 23 కాంస్య పతకాలను భారత క్రీడాకారులు గెలిచారు. అయితే పతకాల పట్టికలో మాత్రం భారత్ నాలుగో స్థానంలోనే కొనసాగుతోంది. అంతేకాకుండా ఈరోజు మొత్తం 7 పతకాలను కైవసం చేసుకుంది. తాజాగా.. 4ఐ400 మీటర్ల రేసులో భారత్ రజత పతకం సాధించింది. నిజానికి 4ఐ400 మీటర్ల రేసులో భారత్‌కు కాంస్య పతకం వచ్చింది. కానీ రిఫరీ శ్రీలంకపై అనర్హత వేటు వేశారు. దీంతో భారత్ కాంస్య పతకం కాస్త రజతానికి చేరుకుంది. 400 మీటర్ల రేసులో.. మిక్స్‌డ్ టీమ్ ప్లేయర్‌లు మహ్మద్ అజ్మల్, విద్యా రామ్‌రాజ్, రాజేష్ రమేష్, శుభా వెంకటేశన్ మూడవ స్థానంలో నిలిచారు. అంతకుముందు లాంగ్‌జంప్‌లో భారత మహిళా అథ్లెట్ ఎన్‌సీ సోజన్ రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఎన్‌సీ సోజన్ 6.63 మీటర్ల దూరం దూకి భారత్‌కు రజత పతకాన్ని అందించాడు. ఇదిలా ఉంటే.. నేటి ఆట ముగిసే వరకు తేజస్విన్ శంకర్ 4260 పాయింట్లతో డెకాథ్లాన్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. ఈరోజు ప్రారంభంలో స్కేటర్లు 2 కాంస్య పతకాలను గెలుచుకున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం టేబుల్ టెన్నిస్ మహిళల డబుల్స్ ఈవెంట్‌లో కాంస్యం సాధించింది. ఇదిలా ఉంటే.. భారత హాకీ జట్టు బంగ్లాదేశ్‌ను 12-0తో ఓడించింది. తద్వారా భారత హాకీ జట్టు సెమీఫైనల్‌కు చేరుకుంది. హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని భారత జట్టు ఆడిన 5 మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించింది. సెమీ ఫైనల్స్ ఆడేందుకు భారత జట్టు మంగళవారం రంగంలోకి దిగనుంది. సెమీస్‌లో భారత జట్టుకు ఆతిథ్య చైనా నుంచి సవాల్ ఎదురుకావచ్చు. అంతే కాకుండా.. భారత క్రికెట్ జట్టు తన మొదటి మ్యాచ్ ఆడనుంది. భారత క్రికెట్ జట్టు తొలి మ్యాచ్‌లో నేపాల్ తో తలపడనుంది.

రెండో వార్మప్ మ్యాచ్ కూడా వర్షార్పణం



ప్రపంచకప్-2023 కోసం టీమ్ ఇండియా సన్నాహాలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. కేరళలోని తిరువనంతపురంలో జరగాల్సిన టీమిండియా రెండో వార్మప్ మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయింది.

అంతకుముందు గౌహతిలో టీమ్ ఇండియా వార్మప్ మ్యాచ్ కూడా రద్దయింది. టీమ్ ఇండియా తన సన్నాహాలను పరీక్షించుకోవడానికి ఇదే చివరి అవకాశం. కానీ, రెండు వార్మప్ మ్యాచ్‌లు వర్షంతో రద్దయ్యాయి. అక్టోబర్ 8న ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌తో భారత జట్టు ప్రపంచకప్‌లో తన ప్రయాణాన్ని ప్రారంభించనుంది.

ప్రపంచకప్ అక్టోబర్ 5 నుంచి ప్రారంభం కానుంది. అక్టోబర్ 8న టీమ్ ఇండియా తొలి మ్యాచ్ జరగనుంది. దీని తర్వాత అక్టోబరు 11న ఢిల్లీలో ఆఫ్ఘనిస్థాన్‌తో తలపడనుంది. అక్టోబరు 15న పాకిస్థాన్‌తో, 19న పూణెలో బంగ్లాదేశ్, 22న ధర్మశాలలో న్యూజిలాండ్, 29న లక్నోలో ఇంగ్లండ్, నవంబర్ 2న ముంబైలో క్వాలిఫయర్ జట్టు శ్రీలంక, నవంబర్ 5న కోల్‌కతాలో దక్షిణాఫ్రికాతో టీమ్ ఇండియా తలపడనుంది. ఇక లీగ్ దశలో చివరి మ్యాచ్ నవంబర్ 11న బెంగుళూరులో క్వాలిఫైయర్ జట్టు నెదర్లాండ్స్‌తో తలపడనుంది.


టీం ఇండియా వన్డే ప్రపంచకప్ 2023 పూర్తి షెడ్యూల్ ఇదే..

అక్టోబర్ 8: భారత్ - ఆస్ట్రేలియా - చెన్నై
అక్టోబర్ 11: భారత్ - ఆఫ్ఘనిస్తాన్ - ఢిల్లీ
అక్టోబర్ 14: భారత్ - పాకిస్థాన్ - అహ్మదాబాద్
అక్టోబర్ 19: భారత్ - బంగ్లాదేశ్ - పూణె
అక్టోబర్ 22: భారత్ - న్యూజిలాండ్ - ధర్మశాల
అక్టోబర్ 29: భారత్ - ఇంగ్లండ్ - లక్నో
నవంబర్ 2: భారత్ - శ్రీలంక - ముంబై
నవంబర్ 5: భారత్ - దక్షిణాఫ్రికా - కోల్‌కతా
నవంబర్ 12: భారత్ - నెదర్లాండ్స్ - బెంగళూరు.

ప్రపంచకప్‌లో పాల్గొనే భారత జట్టు- రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శ్రేయాస్ అయ్యర్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్, ఇషాన్ కిషన్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శార్దూల్ ఠాకూర్, రవీంద్ జడేజా, కుల్దీప్ యాదవ్, ఆర్ అశ్విన్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ.

వన్డే ప్రపంచకప్ జట్టులోకి అశ్విన్ అనూహ్యంగా ఎంట్రీ ఇచ్చాడు. ముందుగా అక్షర్ పటేల్ ఎంపిక కాగా, ఆసియా కప్‌లో గాయపడ్డాడు. దీంతో ఆ టోర్నీ చివరి మ్యాచ్ ఆడకుండానే తప్పుకున్నాడు. ప్రపంచకప్ జట్టులోకి తిరిగి వస్తాడని అనుకున్నా.. అదీ కుదరలేదు. దీంతో అక్షర్ ప్లేస్‌లో రవిచంద్రన్ అశ్విన్ ఎంపికయ్యాడు.

చరిత్ర సృష్టించిన యశస్వీ జైశ్వాల్



ఆసియా క్రీడలు 2023 పురుషల క్రికెట్‌లో భాగంగా మంగళవారం ఉదయం నేపాల్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో యువ భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 203 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నేపాల్.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 179 పరుగులే చేయడంతో భారత్ సెమీస్‌కు దూసుకెళ్లింది. భారత్ విజయంలో యువ ఓపెనర్ యశస్వీ జైశ్వాల్ కీలక పాత్ర పోషించాడు. సూపర్ సెంచరీతో (100: 49 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) టీమిండియాకు అద్భుత విజయాన్ని అందించాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే యశస్వి జైస్వాల్ రెచ్చిపోయాడు. ఫోర్లు, సిక్స్‌లతో భారత స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలో 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసిన యశస్వి.. 48 బంతుల్లో శతకం అందుకున్నాడు. యశస్వికి ఇదే తొలి అంతర్జాతీయ టీ20 సెంచరీ. ఈ సెంచరీ ద్వారా యశస్వి పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఆసియా క్రీడల్లో సెంచరీ చేసిన తొలి భారత ఆటగాడిగా అతడు రికార్డుల్లోకెక్కాడు. ఆసియా క్రీడల్లో ఇప్పటివరకు పురుషుల, మహిళలల క్రికెట్‌లో ఎవరూ ఈ ఘనత సాధించలేదు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత పిన్న వయస్సులో సెంచరీ చేసిన భారత ఆటగాడిగా యశస్వి జైస్వాల్ రికార్డుల్లో నిలిచాడు. 21 ఏళ్ల 9 నెలల 13 రోజుల వయస్సులో జైశ్వాల్ ఈ ఘనతను సాదించాడు. అంతకుముందు ఈ రికార్డు యువ ఓపెనర్ శుబ్‌మన్ గిల్ పేరిట ఉంది. గిల్ 23 ఏళ్ల 146 రోజుల్లో సెంచరీ బాదాడు. ఇక అంతర్జాతీయ టీ20ల్లో సెంచరీ చేసిన ఎనిమిదో భారత ఆటగాడిగా యశస్వి మరో రికార్డు నెలకొల్పాడు. ఈ జాబితాలో యశస్వి కంటే ముందు సురేష్ రైనా, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, దీపక్ హుడా, శుబ్‌మన్ గిల్ ఉన్నారు.

భూమిపుత్ర

www.bhumimedia.com

తెలుగు దినపత్రిక

అనంతపురము

04 బుధవారం అక్టోబర్ 2023

ప్రతి ఇంటా ఆరోగ్యరక్షణకే 'జగనన్న ఆరోగ్య సురక్ష'







జగన్ నాయకత్వంలో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

వైసీపీ వచ్చాక వైద్యఆరోగ్యశాఖలో 51 వేల పోస్టులు భర్తీ

ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో వైద్య వ్యవస్థ

సీఎంగా జగన్ ఉండడం వల్లే ఇది సాధ్యం

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

భూమిపుత్ర ,అనంతపురం:

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రతి ఇంటా ఆరోగ్య రక్షణ కోసమే 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మంగళవారం నగరంలోని ఇందిరా నగర్, నారాయణపురంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఆయా శిబిరాలను ఎమ్మెల్యే అనంత పరిశీలించారు. స్థానికంగా ఉన్న ప్రజలు హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకునేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ ఏపీని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 45 రోజుల పాటు జరుగుతుందని చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నాలుగున్నరేళ్లలో వైద్య ఆరోగ్యశాఖలో ఏకంగా 51 వేల పోస్టులు భర్తీ చేసినట్లు ఎమ్మెల్యే అనంత తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. గ్రామీణ స్థాయి నుంచే మెరుగైన వైద్య సదుపాయాలు అందించే దిశగా విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో ప్రజలకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ రెఫరల్ ఆస్పత్రులకు పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి మంచి స్పందన వస్తోందని అన్నారు. ప్రజలను ఇంకా చైతన్యం చేసి శిబిరాల్లో చికిత్స తీసుకునేలా చూడాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పెద్ద ఎత్తున ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ తెచ్చారని, ఆయన స్ఫూర్తితో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని చెప్పారు. అనంతరం క్యాంపులకు వచ్చిన వారితో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమాల్లో అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ యుగంధర్, ఎంహెచ్ఓ డాక్టర్ గంగాధర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ రిజ్వాన్, వైసీపీ నగర అధ్యక్షుడు, జేసీఎస్ కన్వీనర్లు చింతా సోమశేఖరరెడ్డి, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, వీరా రామకృష్ణారెడ్డి, కార్పొరేటర్లు దుర్గాదేవి, శ్రీనివాసులు, శేఖర్‌బాబు, మునిశేఖర్, వైసీపీ క్లస్టర్ అధ్యక్షులు రమణారెడ్డి, మధుసూదన్ గౌడ్, ఎంపీటీసీలు హాజివలి, నాగేంద్ర, శృతి, వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ నేతలు రామచంద్ర, రాధాకృష్ణ, విజయ్‌కుమార్‌రెడ్డి, సుహాసిని, భారతి, జగన్‌మోహన్‌రెడ్డి, మల్లెల వేణుగోపాల్, బి.మదన్‌మోహన్‌రెడ్డి, సత్యనారాయణ, బషీర్, సుబ్బారెడ్డి, పురుషోత్తంరెడ్డి, రామాంజులరెడ్డి, నాగార్జున, జయప్రకాష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత



ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

భూమిపుత్ర ,పుట్లూరు::

ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. పుట్లూరు మండలం చెర్లోపల్లి గ్రామ సచివాలయం నందు ఏర్పాటు చేసిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరైయ్యారు. ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించి, వైద్య నిపుణులతో మాట్లాడారు. వైద్యం కోసం వచ్చిన ప్రజలతో ఆరోగ్య సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు గ్రామ సచివాలయ స్థాయిలో వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిందని అన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న హెల్త్ క్యాంపునకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ప్రత్యేక వైద్య నిపుణులచే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన, అనంతరం వారికి మందులు ఉచితంగా పంపిణీ చేయటం జరిగిందన్నారు. ప్రజలకు వైద్యాన్ని ఆరోగ్య సురక్ష ద్వారా మరింత చేరువ చేస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, వైద్యాధికారులు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.




ఓటరు జాబితా సవరణపై బి ఎల్ ఏ లు అప్రమత్తంగా ఉండండి

ఎక్కడ ఏ ఓటు తొలిగించినా.. వెంటనే ఫిర్యాదు చేయండి

బాబుతో నేను కార్యక్రమంలో శ్రేణులంతా పాల్గొనాలి

మాజీ మంత్రి పరిటాల సునీత

భూమిపుత్ర,రాప్తాడు :



బీఎల్ఏలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని.. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా.. వైసీపీకి ఛాన్స్ ఇచ్చినట్టవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఆమె ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా బీఎల్ఏలతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు. మనం చంద్రబాబు అరెస్ట్ అయిన నేపథ్యంలో ఆవేదనతో నిరసనలు చేస్తున్నామని.. ఇదే అదునుగా భావించి ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. మనకు చంద్రబాబు అరెస్ట్ పై నిరసనలు ఎంత ముఖ్యమో.. ఓట్ల అక్రమాలను అడ్డుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు. బీఎల్ఓ పై అధికార పార్టీ నేతలు ఒత్తిళ్లు తెచ్చి టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించే ప్రయత్నాలు సాగుతున్నాయని వీటిని అడ్డుకోవాలన్నారు. ఓట్ల తొలగింపుపై సరైన నోటీసులు ఇస్తున్నారా.. అందులో అర్హులు ఉన్నారా లేదా అన్నది పరిశీలించాలన్నారు. మీరు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా.. పార్టీకి నష్టం తప్పదన్నారు. ప్రతి ఓటు విషయాన్ని సునిశితంగా పరిశీలించారన్నారు. ఎక్కడైనా టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. దీనిపై ఎంత వరకైనా పోరుడుదామన్నారు. మరోవైపు బాబుతో నేను కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొనాలని సునీత నేతలకు పిలుపునిచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ గురించి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. ఆయన ఏ తప్పు చేయలేదన్నది అన్ని వర్గాలకు తెలియజేయాలన్నారు. గ్రామాలలో కరపత్రాలు పంపిణీ చేస్తూ 9261292612నంబర్ కి మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు. పార్టీ ఇప్పుడు కష్టాల్లో ఉందని.. మనమందరం ఐక్యంగా పోరాడి అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలన్నారు...

త్రాగునీటి సరఫరా ను పరిశీలించిన మేయర్



భూమిపుత్ర ,అనంతపురం:

నగరంలోని 12 వ డివిజన్ పరిధిలోని ఓల్డ్ టౌన్ లో మంగళవారం నగర మేయర్ మహమ్మద్ వసీం త్రాగునీటి సరఫరా తీరును పరిశీలించారు. త్రాగునీరు సరిగా వస్తున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ముద్దలాపురం వద్ద నీటి శుద్ధి కేంద్రంలో 16 ఎంఎల్డి సామర్థ్యంతో కొత్తగా నీటి శుద్ధి కేంద్రమును అమృత్ పథకంలో పూర్తి చేయడంతో రెండు రోజులపాటు ఇంటర్ కనెక్టివిటీ పనులు పూర్తి చేశామన్నారు. నీటి శుద్ధి కేంద్రంలో గతంలో చిన్న సమస్య వచ్చినా నగరానికి అంతటికి నీరు ఆగిపోయేదని కొత్తగా మరో శుద్ధి కేంద్రం ఉండడంతో రాబోవు రోజుల్లో ఇబ్బంది ఉండదని వివరించారు. ఎక్కడైనా తాగునీటి సరఫరాలో చిన్నపాటి అంతరాయాలు ఏర్పడిన తక్షణమే పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అంతరాయం లేకుండా అంది ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ కాచివడపోసిన నీరును త్రాగాలని సూచించారు.నీరు వచ్చే సమయంలో కొంతసేపు నీరు వదలి పట్టుకోవాలని సూచించారు.అదే విధంగా తరచూ నీటి ట్యాంక్ లను శుభ్రం చేసుకోవాలన్నారు.నీటి సరఫరా విభాగం అధికారులు కూడా త్రాగునీటి సరఫరా ను నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నీటి శ్యాంపిల్ లను అన్ని ప్రాంతాల్లో నిర్వహించాలని సూచించారు.మేయర్ వెంట కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మంజునాథ్, ఈఈ సూర్యనారాయణ, ఏఈ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఆధ్వర్యంలో వీధిబాలల కోసం ప్రత్యేక డ్రైవ్

భూమిపుత్ర ,అనంతపురం:



మహిళా శిశు సంక్షేమ శాఖ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వారి ఆధ్వర్యంలో వీధిబాలల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు

ఈ కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ ఉమెన్ ఎంపవర్మెంట్ అధికారిని డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి మరియు ఇతర డిపార్ట్మెంట్ల అధికారులతో కలసి జెండా ఊపి స్పెషల్ డ్రైవ్ ను ప్రారంభించారు.

నగరంలోని రైల్వే స్టేషన్, ఒకటో రోడ్డు, శ్రీనివాస్ నగర్, బస్ స్టాండ్, శ్రీకంఠం సర్కిల్లలో వీధి బాలల కోసం ప్రత్యేక రిస్క్యూను అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయం సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ రిస్క్యూలో 6 మంది వీధి బాలలని గుర్తించడం జరిగింది. వారిని బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ శ్రీమతి మేడా రామలక్ష్మి గౌరవ సభ్యులు శ్రీ కే ఓబుళపతి మరియు శ్రీమతి కామేశ్వరి గార్ల ముందు ప్రవేశపెట్టడం జరిగింది.

CWC పిల్లలతో మరియు వారి సంరక్షకులతో మాట్లాడిన పిమ్మట వారికి DCPU , , చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వారి తో కలిసి కౌన్సిలింగ్ ఇచ్చిన పిమ్మట పిల్లల చదువు కొనసాగిస్తామని సంరక్షకులు హామీ ఇవ్వడంతో పిల్లలను వారి వారి సంరక్షకులు అప్పగిస్తూ - బాలల చదువును కొనసాగించేలా నిర్ణయం తీసుకున్నారు.

SSA CRPలు స్థానిక ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్స్ సహకారంతో వారు బడిలో చేర్పించే బాధ్యత అప్పగించారు. అలాగే వారు సక్రమంగా బడికి వెళుతున్నారా లేదా అన్న విషయాన్ని స్థానిక GMSK లు ఫాలో అప్ చేసు CWC కి నివేదిక ఇవ్వాలని గౌరవ కమిటీ సూచించింది.

ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం, CHL Project Coordinator కృష్ణమాచారి, ASWO దామోదర్ రెడ్డి, అలెస్కో గోవిందరెడ్డి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రమాదేవి, ఆర్పీఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ మధుకర్, జి ఆర్ పి ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, త్రీ టౌన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్, ICDS SUPERVISORభారతి భాస్కర్ రెడ్డి, నాగేంద్ర లు ICDS SUPERVISOR ICDS SUPERVISOR మరియు చంద్రకల %ూా ,సోషల్ వర్కర్స్ నాగలక్ష్మి, వెంకట్ కుమార్ , ఔట్రీచ్ వర్కర్స్ వసంత, రమాదేవి. 1098 ప్రతినిధులు సురేష్ కుమార్, ఇర్ఫాన్, నవీన్, నిర్మల ప్రతినిధి శిరీష్ లు పాల్గొన్నారు.

సీఎం జగన్ కు వారాహి జ్వరం

అల్లర్లు సృష్టిస్తే సహించం..

ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న ముఖ్యమంత్రి

జనసేన రాష్ట్ర కార్యనిర్వాహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్

భూమిపుత్ర ,అనంతపురం:



జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను చూసి సీఎం జగన్ కు వారాహి విజయయాత్ర జ్వరం పట్టుకుందని జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెడవ సభలో గొడవలు సృష్టించేందుకు అధికార పార్టీ నాయకులు ప్రణాళిక రచించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఏమాత్రం గొడవ జరిగిన జనసైనికులు వైసిపి అల్లరిముకల పీచమనుస్తారని అప్పుడు వారిపై కేసులు బనాయించాలన్న వైసిపి కుయుక్తులను తిప్పికొడతామన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సహనమే వైసిపి నాయకులను కాపాడుతోందని.. తెగేవరకు లాగితే వైసిపి అల్లరిముకల తాట తీయడం మాకు చితికేసిన సమయం కూడా పట్టదు అన్నారు. పవన్ కళ్యాణ్ పై ఈగ వాలిన ప్రభుత్వమే బాధ్యత వహించాలని భవాని రవికుమార్ అన్నారు.

అన్ని వర్గాలను ఆదుకోవడమే సీఎం జగనన్న ఆశయం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి







భూమిపుత్ర ,పుట్లూరు:

రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద ప్రజల శ్రేయస్సే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.

పుట్లూరు మండలం చెర్లోపల్లి, ఓబులాపురం, దోసలేడు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్ లెట్లను పంపిణీ చేసి ప్రభుత్వం ఆయా కుటుంబాలకు ఎంత లబ్ది కలిగిందో వివరించారు. జగనన్న పాలనలో పేదల ఇంట సంక్షేమ పథకాల పంట పండుతోదన్నారు. సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థతో అవినీతి రహిత పాలనను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న మాత్రమేనని అన్నారు. జగనన్న పాలనను చూసి మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు.

టెలికాం డిజీఎం సౌజన్యంతో ఉచిత కంటి చికిత్సా శిబిరం

భూమిపుత్ర ,అనంతపురం:



అనంతపురం టెలికాం శాఖ డి జి ఎం. విశ్వనాథ ఆర్థిక సహకారంతో సక్షమ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని దివ్యంగా సేవాకేంద్రమ్ శ్రీ విద్యారణ్య స్కూల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం, ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 80 మంది వృద్ధులు చికిత్సకోసం హాజరైనారు. అందరికి బిపి తో పాటు వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. రోగులకు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు . అదే విధంగా

శిబిరంలో 30 మందికి కంటి ఆపరేషన్ కోసం పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించారు .

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుంకు వేణుగోపాల్ ,కార్యదర్శి మల్లికార్జున, భాగ్యలక్ష్మి, కుమార్,పవన్,అరుణ్ చైతన్య ,తదితరులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహణ పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసి, నిర్వాహకులను అభినందించారు.

లఖీంపూర్ రైతుల ప్రాణాలు తీసిన మంత్రి కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను కేబినెట్ నుండి తొలగించాలి

భూమిపుత్ర ,అనంతపురం:



లఖింపూర్ రైతుల ప్రాణాలు తీసిన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా ను క్యాబినెట్ నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని అనంతపురం జిల్లా రైతు, కార్మిక, కర్షక సంఘాల సమన్వయ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం అక్టోబర్ 3 వ తేదీని బ్లాక్ డే గా పాటిస్తూ కృష్ణ కళామందిరం నుండి టవర్ క్లాక్ వరకు రైతులు, కార్మికులతో కలిసి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, ఏఐకెఎస్ రాష్ట కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, సీపీఎం అనుబంధం ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్రెడ్డి, సీపీఐ అనుబంధం ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ ,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రైతు కూలీ సంఘం కార్యదర్శి చంద్రశేఖర్,సీఐటీయు జిల్లా అద్యక్షురాలు నాగమణీ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లో శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులపై కేంద్రమంత్రి అజయ్ మిశ్రా కూమారుడు కారుతో అకారణంగా చంపి రైతులమృతికారకుడయ్యాడని వెంటనే ఆయనను అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి రైతులంటే గిట్టదని తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడునల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తూ కేంద్రం రైతులకు లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వాలన్నారు. పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని, కార్మికులకు వ్యతిరేకంగా మారిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, ఎపి రైతులకు కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకురావాలన్నారు. వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు పెట్టే విధానానికి స్వస్తి పలకాలని, పార్లమెంట్లో పెట్టిన విద్యుత్తు బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సి ప్లస్ 20 డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలన్నారు. మహాత్మ గాంధి జాతీయ ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ ను 2 లక్షల కోట్లకుపెంచాలని వ్యవసాయ కార్మికులకు 2 వందల రోజుల పనిదినాలను కేటాయిస్తూ 6 వందల రూపాయల వేతనం ఇవ్వాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని,రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. 50 సంవత్సరాలు పైబడిన ప్రతి రైతుకు నెలసరి పెన్షన్ 10 వేల రూపాయలు ఇవ్వాలని లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష జిల్లా రైతు,కార్మిక సంఘాలనాయకులు ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్ నాయకులు క్రిష్ణుడు, మల్లికార్జున,రాజు, వెంకటనారాయణ, ఉసేన్ పీరా,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు కోసం 201 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు

భూమిపుత్ర ,నార్పల:



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్ట్ చేశారని కడిగిన ముత్యంలా బయటకు రావాలని నార్పల మండలం బి పప్పూరు గ్రామం లోని శివాలయం గుడిలో 201 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుండి నిరసన ర్యాలీ గా పెద్దమ్మ స్వామి గుడి దగ్గరకు వచ్చి అక్కడ కూడా ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి,ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలంనరసానాయుడు ,జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆలం నరసానాయుడు మాట్లాడుతూ శ్రీ నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుకుంటూ శివాలయం గుడిలో 201 టెంకాయలు కొట్టామన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు పైన కక్ష కట్టి అక్రమ కేసు పెట్టారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి పప్పూరు,బొమ్మకుంటపల్లి గ్రామ టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పి మడమతిప్పిన జగన్మోహన్ రెడ్డి !!

మద్యపాన నిషేధం ఇంకెప్పుడు?
అందరికీ అమ్మ ఒడి ఇంకెప్పుడు?
ఆకాశం హద్దులే అంటున్న
నిత్యవసరకులు తగ్గేది ఎన్నడు?
విద్యావంతులకి ఉపాధి ఇంకెప్పుడు?
పీజేఆర్ ఆధ్వర్యంలో గుంటకల్
నియోజకవర్గం నుండి అక్రమ
అరెస్టులపై మహిళా శక్తి నిరసనలు.

భూమిపుత్ర ,అనంతపురం:



మద్యపాన నిషేధం చేస్తామని చెప్పిన హామీలన్నీ నెరవేర్చకుండా మాట తప్పి మడమతిప్పిన జగన్మోహన్ రెడ్డికి చీపురు కట్టలతో నిరసన తెలియజేస్తూ మద్యపాన నిషేధం ఇంకెప్పుడని అందరికీ అమ్మ ఒడి ఇంకెప్పుడని ఆకాశం హద్దులే అంటున్న నిత్యవసరకులు ధరలు తగ్గేది ఎన్నడని విద్యావంతులకి ఉపాధి ఇంకెప్పుడని నారా చంద్రబాబునాయుడు గారి అక్రమ అరెస్టు పై టిడిపి సీనియర్ నేత పీజేఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే దీక్షలు కు గుంటకల్ నియోజకవర్గం మహిళా శక్తి నిరసనలు తెలియజేశారు. అనంతపురం తపోవనం నందు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి నిర్వహించిన రిలే దీక్షలు మంగళవారం 8వ రోజుకు చేరుకుంది. అనంతరం పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ రెడ్డి పాదయాత్ర చేసి అందరికీ ముద్దులు పెడుతూ అక్కా చెల్లెమ్మలకు మద్యపాన నిషేధం చేస్తామని రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, కుటుంబంలో ఎంతమంది చదివితే అంతమందికి అమ్మ ఒడి అందజేస్తామని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మాట తప్ప మడమ తిప్పమని ఇచ్చిన హామీలని ఇంత వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాట తప్పి మడమ తిప్పారు అన్నారు. మద్యం మీద ప్రభుత్వాన్ని నడిపిన ఘనత ప్రభుత్వమే మద్యం నడిపిన ఘనత చరిత్రలో చరిత్ర హీనుడిగా జగన్ నిలిచిపోతాడు అన్నారు. రాజ్యాంగం పరంగా పదవి పొంది ఇప్పుడు రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసి పోలీసులను సిఐడి అధికారులను జగన్ చేతిలో పెట్టుకుని మా అధినేత నారా చంద్రబాబునాయుడు గారు పై తప్పుడు కేసులు పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ కృష్ణారెడ్డి, పెరుమాళ్ళ నిర్మలమ్మ,వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత్రి పెరుమాళ్ళ మమతారెడ్డి, నరసింహులు, వన్నూరప్ప, చంద్ర,మారెన్న, సెంచు రమేష్, హరి రెడ్డి,ప్రశాంత్, అభిరామ్,మనోజు కుమార్, మారెమ్మ, వెంకట రమణమ్మ, రాధక్క, శాంతి, రత్నమ్మ, మాధవి, నాగవేణి,మహారాణి, నాగేశ్వరమ్మ,రంగమ్మ,భారతి, యమున తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

భూమిపుత్ర ,అనంతపురం:



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి లోటుపాట్లు ఎదురు కాకుండా కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. మంగళవారం రాత్రి అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, తదితర అంశాలపై డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లు, మెడికల్ ఆఫీసర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లతో వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ తో కలసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను డిఎంహెచ్ఓ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ ద్వారా మానిటర్ చేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ మరింత బలోపేతంగా పనిచేయాలన్నారు. క్యాంపులు ఉదయం 09:30 గంటలకు మొదలయ్యాయా లేదా అనేది ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యంగా క్యాంపులను మొదలుపెట్టరాదని, నిర్దేశించిన సమయానికే క్యాంపులు మొదలు కావాలన్నారు. క్యాంపు సమయ వేళలను మార్పు చేయరాదన్నారు. సంబంధిత ప్రోగ్రాం ఆఫీసర్లతో మాట్లాడాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా క్యాంపుల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. మెడికల్ ఆఫీసర్లు క్యాంపు ఏర్పాటు చేసే ముందు రోజే స్పెషలిస్ట్ డాక్టర్లతో మాట్లాడాలని, వారికి అవసరమైన భోజనం ఏర్పాట్లు చేయాలన్నారు. క్యాంపుల్లో అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించాలన్నారు. క్యాంపులకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, ఒకేసారి ఎక్కువ మందిని డాక్టర్ల వద్దకు పంపించకుండా ఒకరి తర్వాత ఒకరిని పంపించాలన్నారు. క్యాంపులకు వచ్చిన ప్రతి ఒక్కరిని చెక్ చేయాలన్నారు. క్యాంపుల్లో ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనేలా చూడాలన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిత్యం మానిటర్ చేయాలన్నారు. రోజు ఉదయం 9:30 గంటలకు క్యాంపులను మొదలుపెట్టాలని, సాయంత్రం 05:30 గంటల వరకు నిర్వహించాలన్నారు. క్యాంపుల లోకేషన్ విషయంలో ఎలాంటి కాంప్రమైజ్ కాకూడదని, ముందుగా నిర్దేశించిన ప్రాంతంలోనే క్యాంపు నిర్వహించాలని, ఈ విషయాన్ని క్యాంపుకు వచ్చే వారికి మైకుల ద్వారా తెలియజేయాలన్నారు. క్యాంపులకు హాజరయ్యే ప్రైవేట్ డాక్టర్లకు ఓరియంటేషన్ ఇవ్వాలని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ప్రత్యేకంగా ఆరోగ్యశ్రీ కౌంటర్లను క్యాంపుల్లో ఏర్పాటు చేయాలని, ఆరోగ్య శ్రీ ద్వారా ఇస్తున్న సేవలు అందించాలని, మెరుగైన చికిత్స అవసరమైన వారికి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు రెఫర్ చేయాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు పకడ్బందీగా జరగాలి

భూమిపుత్ర , పుట్టపర్తి :

తనకల్లు లోని గిరిజన బాలికల వసతి గృహానికి కాంపౌండ్ వాల్ నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి అందుకు కావలసిన నిధులు జిల్లా యంత్రాంగం సమకూర్చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు పేర్కొన్నారు

మంగళవారం పుట్టపర్తి కలెక్టర్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పెనుగొండసబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్నిపకడ్బందీగాఅమలుచేయాలన్నారుఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు పరిహారం అందించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారుఎస్సీ ఎస్టీ చట్టంపై ఎస్సీ ఎస్టీప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ మెంబర్ల కు సూచించారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని సేకరించి, భవన నిర్మాణం పనులకు కమిటీ మెంబర్లు ఆధ్వర్యంలో ప్రణాళికలకు సిద్ధం చేయాలని అలాగే నా ఆధ్వర్యంలో ప్రభుత్వానికి సిఫార్సులు చేయడం జరుగుతుందని తెలిపారుజిల్లాలోని ప్రతి ఎస్సీ ఎస్టీ గ్రామంలోనూ స్మశాన వాటిక ఉండేలా చూడాలని, స్మశాన వాటికల కోసం అవసరమైన భూమిని గుర్తించాలన్నారు. వారం రోజు లోపల ప్రక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు ప్రతినెలా ఆయా మండలాల పరిధిలో ఒక గ్రామంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. ఆయా సమావేశాల తేదీ వివరాలకు సంబంధించిన జాబితాను మానిటరింగ్ కమిటీ మెంబర్లకు తెలియజేయవలసిన బాధ్యత ఆర్డీవోలు పైన తాసిల్దారుల పైన ఉన్నదని తెలిపారు

సమావేశం దృష్టికి వచ్చిన ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెనుగొండ పట్టణంలో ఎస్సీ ఎస్టీ ప్రజలకు సంబంధించిన స్మశాన వాటికి స్థల సేకరణకు రెండు రోజుల్లో పెనుగొండ సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో స్థల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. 34 అట్రాసిటీ కేసుల్లో ఎస్సీ ఎస్టీ ప్రజలకు 83 లక్షలు రూపాయలు ఆర్థికపరపతికల్పించడం జరిగిందని తెలిపారు, ఎస్సీ ,ఎస్టీ కాలనీల సమీపంలో ఎక్కడ కూడా కలు దుకాణాలు ఉండకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

Printed, Published & Owned by Sake Siri Priya And Printed at Siri Publications,D.No:13/3-645,Khaja Nagar, Near Ganga Gowri Theatre, Anantapuramu -515001,Anantapuramu District, Andhrapradesh.Published AT D.No: 13/3-645,Khaja Nagar, Near Ganga Gowri Theatre, Anantapuramu -515001,Anantapuramu District, Andhrapradesh EDITOR :Sake Siri Priya, e mail ID :bhumimedia85@gmail.com cell No:9866216044 RNI Regn No :RNI/APTEL/2018/76435